ఎకరాకు రూ.60 వేల పరిహారం

- నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి
- మహాధర్నాలో సిపిఎం, టిడిపి, అఖిల పక్ష రైతు సంఘాల నాయకులు
- పలు పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు

మహాధర్నానుద్దేశించి మాట్లాడుతున్న తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/అగ్రికల్చర్

నకిలీ పత్తి విత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60వేల పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బాధిత రైతులను ఆదుకోవాలని కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల బాధిత రైతులతో కలిసి అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా చౌక్‌లో మహా ధర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, తెలుగు రైతు కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఆదిశేషా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ పత్తి కాస్త ధర ఎక్కువ ఉందని రైతులు పత్తిని సాగు చేశారని, దాన్ని అదునుగా తీసుకున్న నకిలీ విత్తన కంపెనీలు కోట్లు దండుకున్నాయని తెలిపారు. గతేడాది కల్తీ విత్తనాల వల్లే నష్టం జరిగిందని శాస్త్రవేత్తలు చెప్పినా రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. ఈ ఏడాది మరింత ఎక్కువగా కల్తీ విత్తనాలను అమ్ముకున్నారని, ఎకరాకు రూ.60వేలు ఇస్తే తప్ప మరో సారి సాగు చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. కల్తీ కంపెనీలపై పోరాడకపోతే వాటికి అడ్డూ అదుపూ లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు విత్తనాలను సరఫరా చేయాలని, నష్టపోయిన రైతులకు రూ.60 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు మోసపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే మొదటి ముద్దాయి అన్నారు. రాజకీయ పెద్దల ఒత్తిళ్లతో అధికారులు కూడా సరైన నివేదికలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగాన్ని కాపాడాలని, నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్లకు వేల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు రైతులకు సాయం చేయమంటే ఆర్థిక సంక్షోభం వస్తుందని అంటున్నాయన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల కోసం పోరాడాలన్నారు.

రైతు ఆందోళనలకు అండగా ఉంటాం : రైతుల ఆందోళనకు అండగా ఉంటామని పలువురు నాయకులు మద్దతు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్తీ విత్తనాల వల్ల రైతాంగ ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రజా సమస్యలు పట్టకుండా ఫ్యాక్షన్ ఆలోచనలతో ఒక సైకోలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడన్నారు. ఆయనకు పరిపాలన చేతకాక సలహాదారులు 100 మందిని నియమించుకున్నావని, ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి సజ్జలకు సిఎం పదవి ఇవ్వాలని ఎద్దేవా చేశారు. రైతులు చేసే ప్రతి ఉద్యమానికి టిడిపి అండగా ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ మాజీ జిల్లా కార్యదర్శి చంద్రుడు మాట్లాడుతూ కల్తీ విత్తనాలవల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60 వేలు కాకుండా రూ.లక్ష తక్షణమే చెల్లించాలన్నారు. రైతును నష్టపరిస్తే ప్రతి ఒక్కరు కాలగర్భంలో కలుస్తారన్నారు. రైతులు చేసే ప్రతి ఉద్యమానికి లాయర్ల సంపూర్ణ మద్దతు ఉంటుందని అలాగే రైతుల కేసులను ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా వాదిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కరుణాకర్ బాబు మాట్లాడుతూ రాష్టాన్ని వైసిపి, దేశాన్ని బిజెపి కార్పొరేట్లకు తాకట్టు పెట్టి దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక సైకో లాగా రాజ్యాంగ హక్కులు కూడా కాలరాసే దుస్థిలో ఉన్నారన్నారు. ఇలాంటి వ్యక్తికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రైతులు చేస్తున్న ఉద్యమాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రైతులను అదుకోకుంటే తగిన విధంగా గుణపాఠం చెప్తామని, అఖిలపక్షం రైతు సంఘాలు చేస్తున్న ఈ ఉద్యమానికి జనసేన సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ నాయకులు అర్షద్ తెలిపారు. టిడిపి కోడుమూరు ఇంఛార్జి ఆకెపోగు ప్రభాకర్, బిఎస్‌పి నాయకులు మురళీ కృష్ణ, అరుణ్ కుమార్ మద్దతు తెలిపారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకటస్వామి, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు జీవానంద రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రాజశేఖర్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు సుంకన్న, కౌలు రైతు సంఘం నాయకులు సోమన్న, సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, సిటీ కార్యదర్శులు రాముడు, రాజశేఖర్, రైతు సంఘం నాయకులు రాజరామి రెడ్డి, రామకృష్ణయ్య, తెలుగు రైతు రాయలసీమ జోనల్ ఛైర్మన్ కేశవరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐద్వా జిల్లా అధ్యక్షులు అరుణమ్మ, సిఐటియు నాయకులు జగన్ మోహన్, పిఒడబ్ల్యు నాయకులు మణి, ప్రజా ఉద్యమ నేత సాకే గోవింద్, ఐలు నాయకులు ఎస్.లక్ష్మణ్, తిరుపతయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా ఓటర్లు 19,40,628 మంది

- 9,74,649 మంది మహిళలు -9,65,685 మంది పురుషులు
- అత్యధికం పాణ్యంలో 3,03,900 - పెరిగిన 44 వేల మంది ఓటర్లు
- ఓటర్ల జాబితా విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముసాయిదా ఓటర్ జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.కోటేశ్వరరావు ప్రకటించారు. జిల్లాలో మొత్తం 19,40,628 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు. ఇందులో అత్యధికంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలో 3,03,900 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. గతేడానికి ఇప్పటికి దాదాపుగా 44 వేల ఓటర్లు పెరిగారని పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితా సవరణ కోసం స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహిస్తూనే ఉంటామన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ప్రతి ఏడాది లాగే అక్టోబర్ 1వ మొదలు పెట్టి జనవరి 4న పూర్తి చేసి ఈరోజు అనగా జనవరి5న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు సంబంధించి భారత ఎన్నికల సంఘం నుండి వచ్చిన తుది జాబితాను ప్రతి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో, తహశీల్దార్ కార్యాలయలలో ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో కొత్తగా 48,416 మంది ఓటర్లుగా నమోదు చేశామని, 92,439 మందిని తొలగించామని తెలిపారు. తొలగించడం అంటే ఒకే వ్యక్తికి రెండు నియోజకర్గాల్లో ఉండడం గాని లేదా రెండు పోలింగ్ కేంద్రాల్లో ఉండడం గాని, చనిపోయిన వ్యక్తులవి , శాశ్వత వలసలో వెళ్ళిన వారిని గ్రౌండ్ లెవల్‌లో పరిశీలించి తొలగించామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 9 నుండి జనవరి 4 వరకు నిర్వహించిన ముసాయిదా ఓటర్ల జాబితాకు గాను 28,579 మంది ఓటర్లుగా నమోదు చేశామని, అలాగే 365 మందిని తిరస్కరించామని తెలిపారు. కర్నూలు జిల్లా తుది ఓటర్ల జాబితాకు సంబంధించి 2184 పోలింగ్ కేంద్రాలలో 19,40,628 మంది ఓటర్లు ఉన్నారని అందులో 9,65,685 మంది పురుషులు కాగా 9,74,649 మంది మహిళలు ఉన్నారని , ఇతరులు 294 మంది ఉన్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సర్వీస్ ఓటర్ల తుది జాబితా ప్రకారం పురుషులు 1578 కాగా స్త్రీలు 27 మంది సర్వీస్ ఓటర్లుగా నమోదు చేశామని పేర్కొన్నారు. గతంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ ఏడాదికి ఒక్కసారి జరిగేది అని కానీ ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ ఇండియా వారు ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ నిర్వహించేలా అవకాశం కల్పించిందని తెలిపారు. ఓటర్ , ఆధార్ అనుసంధానం ప్రక్రియ కూడ 63 శాతం పూర్తి అయిందని అర్బన్ ప్రాంతాల్లో 40 శాతం అయిందని, ఆ ప్రక్రియ కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

నియోజకవర్గాల వారీగా వివరాలు

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	ఓటర్లు
కర్నూలు	258	2,67,239
పాణ్యం	339	3,03,900
పత్తికొండ	255	2,17,180
కోడుమూరు	275	2,25,850
ఎమ్మిగనూరు	271	2,34,981
మంత్రాలయం	236	1,96,831
ఆదోని	256	2,47,170
ఆలూరు	294	2,47,477

మాట్లాడుతున్న ఎస్ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్

జిల్లాలో 90 పాఠశాలల్లో సిబిఎస్ఇ అమలు

- ఎస్ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో వచ్చే ఏడాది 90 ఉన్నత పాఠశాలలో సిబిఎస్ఇ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ అన్నారు. పాఠశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ తరగతులను జిల్లాలో మూడు కేంద్రాల్లో నిర్వహించారు. కర్నూలులో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కూడా రాబోయే రోజుల్లో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలతో దీటుగా పోటీ పడతాయన్నారు. సిబిఎస్ఇలో బోధించే సువర్ణ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ వనజ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సూర్యనారాయణ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు చేద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని కల్లూరు సెంటర్‌లో ఉన్న సూర్యనారాయణ భవన్‌లో సూర్యనారాయణ 35వ వర్ధంతి సభ పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన నిర్వహించారు. కె.ప్రభాకర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాణ్యం నియోజకవర్గం సిమెంట్‌నగర్‌లో కష్టజీవులను దోపిడీ చేస్తున్న భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. గ్రామాల్లో ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతున్న సూర్యనారాయణను చూసి ఓర్వలేని ఆనాటి కాంగ్రెస్ నేడు వైసిపిలో కొనసాగుతున్న భూస్వాములు, పెత్తందారులు బాంబులతో దాడి చేసి హత్య చేశారని తెలిపారు. భూస్వాములు, పెత్తందారులపై సూర్యనారాయణ చేసిన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ మాట్లాడుతూ నేటి యువతకు సూర్యనారాయణ ఆదర్శమన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీలో కార్మికునిగా పనిచేస్తూనే గ్రామాల్లో యువతను కూడగట్టి యువజన సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేయడంమే సూర్యనారాయణకి మనమిచ్చే నిజమైన నివాళిఅని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు. ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.అరుణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, న్యూ సిటీ కార్యదర్శి వర్గసభ్యులు సిహెచ్ సాయిబాబా, కె.సుధాకరప్ప, ఆర్.నరసింహులు, నగరనాయకులు ఎం.గోపాల్, రమణమూర్తి, గోవిందు, యేసు, శంకర్, ఉశేన్‌బాషా, శ్రీనివాసులు, అనంద్,సూర్యనారాయణ అమ్మాయి సుజాత, మహిళా నాయకురాళ్ళు ఎం.ఉమా, ఎం.కుమారి, శిరీషా, పర్వీన్, సావిత్రమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బివై.రామయ్య , వేదికపై కాటసాని, కార్పొరేటర్లు

పింఛన్ల పెంపు చారిత్రాత్మకం: మేయర్

26 నుంచి 35వ వార్డుల లబ్ధిదారులతో పింఛన్ పెంపు వారోత్సవాలు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : సామాజిక పింఛన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయమని కర్నూలు నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం 30వ వార్డు శరీన్ నగర్ పార్కు నందు 26 నుంచి 35వ వార్డుల లబ్ధిదారులతో పింఛన్ పెంపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు హాజరయ్యారు. మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పింఛన్లు పెంచి అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మల మొహాల్లో ఆనందం పంచారన్నారు. కోవిడ్ సంక్షోభం నుంచి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కోలుకోకపోయినా సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్న ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత మొత్తంలో పింఛన్లు అందించడం లేదన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు జయరాముడు, సుదర్శన్ రెడ్డి, సాన శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, మాధురి, వై.వెంకటేశ్వర్లు, సింగల్ విండో ప్రెసిడెంట్ పందిపాడు శివశంకర్‌రెడ్డి, టిపిఆర్ఒ వెంకటలక్ష్మి, మెప్మా సూపరింటెండెంట్ మంజూర్ బాష, నాయకులు బాలచంద్ర రెడ్డి, వీరయ్య, సాయి పాల్గొన్నారు.

కర్నూలు బస్టాండ్ ను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

హెచ్‌టిఆర్అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రెటరి పిఎస్. ప్రద్యుమ్న గురువారం మంత్రాలయంను సందర్శించారు. మంత్రాలయం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రాలయం బస్టాండును తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మిగనూరు బస్ స్టేషన్ ను పరిశీలించారు. బస్ స్టేషన్ తనిఖీ సమయంలో కర్నూలు ప్రాంతీయ అధికారి టికె.వెంకటరామం , పిఎస్.ప్రద్యుమ్న వెంటఉన్నారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాల గురించి కర్నూలు ప్రాంతీయ అధికారి టికె.వెంకట రామంను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ప్రిన్సిపాల్ సెక్రెటరి కర్నూలుకు చేరుకున్నారు. కర్నూలు ప్రాంతీయ అధికారి టికె. వెంకట రామం అనుసరించారు.కర్నూలు బస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ముందుగా కార్గో సెక్షన్ పరిశీలించి, పార్సెల్ బుకింగ్స్ , డెలివరీల గురించి ప్రశ్నించారు. పార్సెల్ ట్రాకింగ్ ఎలా చేయాలో సిబ్బందిని అడిగారు. ప్రజలకు సకాలంలో పార్సెల్ అందించాలని సూచించారు. అనంతరం బస్టాండులో స్టాల్స్ ని పరిశీలించారు. తినుబండారాల పట్ల శుచి, శుభ్రత పాటించాలని సూచించారు. ప్లాట్ ఫారం మీద పల్లెవెలుగు బస్సులోని ప్రయాణికులను వివరాలను అడిగారు. అనంతరం కర్నూలు జిల్లా ఆర్టీసీ సమాచారాన్ని పరిశీలించారు.

జిజిహెచ్‌లో నాడు నేడుతో అభివృద్ధి పనులు

పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి సూపరిన్‌టెండెంట్ డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి

-పాత భవనాల కూల్చివేత-ఆస్పత్రి ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో నాడు నేడు కింద అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆసుపత్రిలో చేపట్టిన పాత భవనాల కుల్చివేత పనులు, రోగులకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్ ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో ఉన్న పాత భవనాల కూల్చివేత, నాడు నేడులో నూతన ఐపి బ్లాక్ పనులు వలన పేషెంట్స్‌కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆవరణలో ఐరన్ బారికేడ్లను అమర్చినట్లు తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఎఎంసి బ్యాక్ సైడ్‌లో ఉన్న ఎనిమిది అడుగుల లోతులో మట్టి గుంత తవ్వే పనులు మొదలయ్యాయి. అక్కడకు ఎవ్వరు పోకుండా ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బారికేడ్ల లోపల అనుమతి ఉన్నవారికి తప్ప ఇతరులు ఎవరిని రానీయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పాత భవనాల డిమాలిష్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. ఆసుపత్రి సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివబాలనాగాంజన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-తుగ్గలి : తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ డిఎంఅండ్ హెచ్‌ఒ భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో కరోనా వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని కోరారు. గ్రామాలలో మలేరియా, డెంగ్యూ, తదితర లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, సూపర్‌వైజర్ నాగమ్మ, సచివాలయం ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి నిధులివ్వాలి

టిడిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నిలిచిన భవనాల వద్ద ఆందోళన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు సమీపంలోని డాక్టర్ అబ్దుల్ హక్ రాయలసీమ ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని, చేయకపోతే ఉద్యమించక తప్పదని టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాష హెచ్చరించారు. కర్నూలు అసెంబ్లీ టిడిపి ఇన్‌ఛార్జి టిజి.భరత్ సూచనల మేరకు ఓర్వకల్లు వద్ద ఉన్న డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహబూబ్, ఆరవవార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఇబ్రహీం, టిడిపి మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు రజాక్, మున్నా, మజీద్, కన్నగౌడ్‌లతో కలిసి సందర్శించారు. ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు సమాచార హక్కు చట్టం కింద యూనివర్సిటీ వివరాలను కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలను ఉర్దూ యూనివర్సిటీ ప్రధాన భవనం మొండి గోడలతో, అపరిశుభ్రంగా ఉండడాన్ని వారు పరిశీలించారు. అనంతరం టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్‌బాష మాట్లాడుతూ ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో 2016 లో ఓర్వకల్లు సమీపంలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీకి స్థలాన్ని కేటాయించి నిర్మాణాలు ప్రారంభించిందని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఉర్దూ యూనివర్సిటీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారని చెప్పారు. ఇందులో భాగంగానే తాము ఉర్దూ యూనివర్సిటీని సందర్శించామని చెప్పారు. సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం వచ్చిన వెంటనే తదుపరి కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించాలని టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ కోరారు.

టిడిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆగిపోయిన భవన నిర్మాణం వద్ద ఆందోళన

ఎన్‌ఆర్‌ఇజిఎస్ కేంద్ర బందం పర్యటన

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం తడకనపల్లె, చిన్నటేకూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కేంద్ర కమిటీ బృందం గురువారం పర్యటించింది. ఉపాధి హామీ కేంద్ర బృందం జిల్లాలో ఉపాధి పనులు పరిశీలన కోసం కర్నూలుకు వచ్చింది. కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డితో కలసి గ్రామంలో పాల ఉత్పత్తి ,కోవా తయారీని పరిశీలించారు. గ్రామ శివారులోని పశువుల పరిస్థితి, పాల కేంద్రాన్ని పరిశీలించి రైతుల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చిన్నటేకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ కార్యాలయం సచివాలయాన్ని సందర్శించి భవనాలను పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తడకనపల్లె గ్రామ సర్పంచి సాహెరాబీ, చిన్నటేకూరు గ్రామ సర్పంచి లక్ష్మన్న, కె. పెద్ద ఈశ్వరయ్య, కె నారాయణ రాజు , చంద్రశేఖర్, జుబేదాబి, ధనలక్ష్మి, పొదుపు మహిళలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లద్దెపురుగు నివారణకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి- సి బెళగల్

శనగ, వేరుశనగ పంటలకు సోకిన లద్దెపురుగు నివారణకు ఎఒ మల్లేష్ కుమార్ అవగాహన కల్పించారు. గురువారం చింతమాను పల్లెలో పంటలను ఆయన పరిశీలించి రైతులకు వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచంచారు. లద్దె పురుగు అభివృద్ధి చెంది పంటలను నాశనం చేస్తుందని, క్లోరోపైరిఫాస్ మందు ఉపయోగించాలని పేర్కొన్నారు. మన గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేసి మండలంలో ఎరువులు మందులు ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని ఆదేశించారు. సిబ్బంది వెంకటేశ్వర్లు, ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

దుర్గంధం వెదజల్లుతోంది

- ఎమ్మెల్యేకు స్థానికుల విన్నపం

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మెల్యేకు సమస్యను విన్నవిస్తున్న స్థానికులు

ఆస్పత్రి ప్రధాన గేటు ముందే చికెన్, ఫిష్ విక్రయాలు జరుగుతున్నాయని, వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి దృష్టికి తెచ్చారు. గురువారం ఆదోని ప్రభుత్వ మాతా, శిశుఆస్పత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి లత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇరుకు రోడ్డులో విక్రయాలు జరుగుతుండడం వల్ల ఆస్పత్రికి వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా వ్యర్థాలు రోడ్డుపైనే వేయడం వల్ల ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఉందని వాపోయారు. త్వరలోనే పాత బస్టాండ్ మైదానంలోకి మార్కెట్ విధిగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఆస్పత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆస్పత్రిలో నలుగురు వైద్యులు, ఇద్దరు హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ విషయాన్ని డిఎంహెచ్ఒ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రోగుల సహాయకులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. షెడ్డు నిర్మాణం, టాయిలెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. కొత్త పైపులు ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, ఎంపిడిఒ గీతావాణి, కమిటీ సభ్యులు నాగరాజు, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌తోనే రైతు అభివృద్ధి

- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు
- రైతులందరికీ శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

రైతులను అభివృద్ధి పథంలో నడిపించి రైతు రాజ్యం నిర్మించడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం మండలంలోని పొట్లపాడు గ్రామంలో వైఎస్ఆర్ శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వంలో రైతులను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, వర్షాలు కురవక కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. గత మూడున్నర ఏళ్లగా వైసిపి ప్రభుత్వంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు ఆశాజనకంగా ఉండి మంచి దిగుబడులు సాధించారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. అత్యాధునిక పరిజ్ఞానంతో శాటిలైట్ ద్వారా భూ సర్వే చేసి రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. పొట్లపాడు గ్రామంలో 2,230 ఎకరాలకు గాను 777 మంది రైతులకు సమగ్ర భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామన్నారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి సైతం రూ.1.50 లక్షల పంటల బీమా అందించిన ఘనత వైసిపికి దక్కుతుందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి గ్రామంలో ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలను, రాజకీయాలను ప్రోత్సహించలేదని చెప్పారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గుమ్మనూరు సోదరులు శ్రీనివాసులు, నారాయణ స్వామి, పత్తికొండ ఆర్‌డిఒ మోహన్ దాస్, తహశీల్దార్ సుదర్శనం, ఎంపిడిఒ గౌరీదేవి, ఎపిఎం రమేష్, ఎపిఒ కృష్ణమూర్తి, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుమాంబ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచి సోమశేఖర్ రెడ్డి, తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, వైసిపి నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, రామచంద్ర, చంద్రన్న, ప్రతాప్, కొత్తపేట బాబు, నాగరాజు, ఆనంద్, లక్ష్మన్న పాల్గొన్నారు. **ఆలూరులోని** వైసిపి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ పింఛన్ కానుకను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంత్రి సోదరులు నారాయణ స్వామి, శ్రీనివాసులు, ఎంపిపి శ్రీరాములు, వైస్ ఎంపిపి బోయ నాగవేణి, ఎంపిటిసిలు నాగమ్మ, ఎల్లమ్మ, కన్వీనర్ వీరేష్, ఎంపిడిఒ అల్లాబకాష్ పాల్గొన్నారు.

దేవనకొండలో భూహక్కు పత్రాలు అందజేస్తున్న మంత్రి గుమ్మనూరు

ఆలూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి గుమ్మనూరు

చదువు మధ్యలోనే ఆగకూడదు

- సీజనల్ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎపిసి వేణుగోపాల్

ప్రజాశక్తి - హాలహర్వి

విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోకూడదని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. గురువారం నిట్రవట్టిలో సీజనల్ హాస్టల్ (కాలానుగుణ వసతి గృహం)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లెల్లి లింగేశ్వర గ్రూపునకు నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. తల్లిదండ్రులు వలసలు వెళ్లడం వల్ల వారి పిల్లలు కూడా వెళ్లాల్సి వస్తోందని చెప్పారు. విద్యార్థుల చదువు మధ్యలో ఆగకుండా జిల్లాలో 71 సీజనల్ హాస్టళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రతేడాది వలసలు వెళ్లడం సర్వసాధారణమన్నారు. సమయానికి వర్షాలు కురవకపోవడం, వర్షాలు కురిసినా పంటలు చేతికి రాకపోవడం వల్ల వలసలు వెళ్తున్నట్లు తెలిసిందని అన్నారు. ప్రతినిధిమయ పాఠశాల అధికారి శ్రీనివాసులు, కమ్యూనిటీ మొబులైజేషన్ ఆఫీసర్ రాజేశ్వరి, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ నాగరాజు పాల్గొన్నారు.

నాయకుల మధ్య భీమిరెడ్డి పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి - మంత్రాలయం

కేక్ కట్ చేస్తున్న భీమిరెడ్డి

వైసిపి మండలాధ్యక్షులు గు!రెడ్డి భీమిరెడ్డి పుట్టిన రోజు వేడుకను నాయకుల మధ్య జరుపుకున్నారు. గురువారం స్థానిక రంగ కృప లాడ్జిలో ఆయనకు శాలువా, పూలమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలతో ఒకరికొకరు తినిపించుకున్నారు. అంతకుముందు శ్రీమఠం చేరుకున్న ఆయన గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆయనకు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైసిపి నాయకులు శివకుమార్, జనార్ధన్ రెడ్డి, వికెసి రఘు, వెంకటరెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కోసిగి రూరల్

క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, నాయకులు

యుటిఎఫ్ ముద్రించిన 2023 క్యాలెండర్, డైరీలను ఎంఇఒ సిఎస్ఎల్ లక్ష్మీనారాయణ గురువారం తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. డైరీలో కొత్త పిఆర్‌సికి సంబంధించిన అన్ని అంశాలను, సంవత్సర కాలంలో విడుదల చేసిన అన్ని రకాల ప్రభుత్వ ఉత్తర్వులు పొందుపరిచినట్లు తెలిపారు. యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు నాగన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లారి నాగరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎ.భాస్కర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.విజయ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యదర్శులు రంగన్న, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా జైనుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ రోడ్డులో ప్రదర్శన చేస్తున్న జైనులు

జార్ఖండ్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల జైనుల మనోభావాలకు భంగం కలుగుతోందని జైనులు కుటుంబ సమేతంగా ఆదోనిలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. జైన్ టెంపుల్ నుంచి మున్సిపల్ రోడ్డు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఆదోని జైన్ సంఘం సభ్యులు దీపక్ రాథోడ్, మాంగిలాల్ గాంధీ, మహేందర్, మహిళలు, చిన్నారులు ఉన్నారు.

రోడ్లు వేయించాలి

- రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శిని కోరిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గంలో దెబ్బ తిన్న ఆర్అండ్‌బి రహదారులను వేయించాలని రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్నరావును ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కోరారు. గురువారం స్థానిక అబోడే హోటల్‌లో ప్రద్యుమ్నరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను ప్రద్యుమ్నరావు దృష్టికి తెచ్చారు. పెద్దతుంబళం- బసలదొడ్డి 7 కిలోమీటర్లు, ఎమ్మిగనూరు - కోసిగి వయా మాలపల్లి 7 కిలో మీటర్లు, కంబాలదిన్నె - కల్లుకుంట 10 కిలోమీటర్లు, కుప్పగల్- ఉరుకుంద 7.6 కిలోమీటర్లు, కోసిగి - ఉరుకుంద 4 కిలోమీటర్లు, మాధవరం-ఎం.తండా 6 కిలోమీటర్లు, కోసిగి - హాల్వి 8 కిలోమీటర్లు, జాలవాడి - మంత్రాలయం వయా బూదూరు, సూగూరు 8 కిలోమీటర్లు, కౌతాళం - అచ్చోలి 4 కిలోమీటర్లు, కుప్పగల్-కౌతాళం 7 కిలోమీటర్లతో పాటు పలు చోట్ల కల్వర్టు నిర్మాణం పనులకు సంబంధించిన నివేదికను అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి మండల కన్వీనర్ జి.భీమిరెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి ఉన్నారు.

మంత్రాలయంలో ప్రద్యుమ్నరావు పర్యటన

- రాఘవేంద్రుని దర్శించుకున్న ప్రద్యుమ్నరావు
- రోడ్లు, భవనాలు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్నరావు గురువారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు సర్పంచి తెల్లబండ్ల భీమయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుధేంద్ర తీర్థులు ఆయనకు మెమెంటో అందజేశారు. సర్పంచి భీమయ్యతో కలిసి గ్రామంలో పర్యటించారు. నాగలదిన్నె రహదారిలోని వంతెనను పరిశీలించారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్ నుంచి నాగలదిన్నె రహదారిలోని చివరి వరకు డ్రెయినేజీ పనులు మంజూరు చేయాలని, రాఘవేంద్ర పురంలోని పలు కాలనీల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీ పనులు, రామచంద్ర నగర్ అండర్ డ్రెయినేజీ, సిసి రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ భీమయ్య కోరారు. వెంటనే ఎస్ఇ నాగరాజు పనులు మంజూరు చేయాలని ఆదేశించారు. అక్కడి నుంచి పంచాయతీ కార్యాలయం చేరుకోగా ఇఒ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. ఎమ్మిగనూరు జాతీయ రహదారిని పరిశీలించి అబౌడీ హోటల్‌లో రోడ్డు, భవనాలు, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి అధికారుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మిగనూరు నుంచి నాగలదిన్నె, కోడుమూరు నుంచి ఆస్పరి మీదుగా బళ్లారి, మంత్రాలయం నుంచి నాగలదిన్నె మీదుగా కర్నూలు, ఎమ్మిగనూరు నుంచి కోడుమూరు వరకు రోడ్లకు అనుమతి ఇవ్వాలని అధికారులు కోరారు. మంత్రాలయం ఊరి బయట బైపాస్ రోడ్డును పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ప్రతిపాదించగా ప్రద్యుమ్నరావు అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న ప్రద్యుమ్నరావు

భూ సర్వేకు సహకారం అందించాలి : తహశీల్దార్

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే విజయవంతానికి రెవెన్యూ అధికారులకు ప్రతి రైతూ సహకారం అందించాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్తులో రైతులకు ఏ భూ సమస్యలూ ఎదురవకుండా వారి వారసత్వానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నికర భూమి ఎంత ఉందనేది పూర్తి ఆధారాలతో బయటపడుతుందన్నారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిటి గుండాల నాయక్, సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి పాల్గొన్నారు.

పోషకాహార లోపంపై అవగాహన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సెక్టారు-2లో మహిళా శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో గర్భిణీ, బాలింతలకు, చిన్న పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ పి.అపర్ణ మాట్లాడారు. గర్భిణీ, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఐరన్, విటమిన్ 'ఎ' లోపాలు, వాటి నివారణ, ఫోలిక్ యాసిడ్ ఉపయోగాలు, చిన్నపిల్లలకు వేయాల్సిన వ్యాక్సిన్ల వివరాలు, పోషకాహారం గురించి వివరించారు. అంగన్వాడీ టీచర్ ప్రమీల పాల్గొన్నారు.

చీకటి జిఒలు దుర్మార్గం

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు
- విరుపాపురంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించకుండా చీకటి జిఒలు విడుదల చేయడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు మండిపడ్డారు. గురువారం మండలంలోని విరుపాపురం గ్రామంలో 'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల గొంతులు నొక్కడానికి ఇలాంటి చీకటి జిఒలను విడుదల చేస్తున్నారని విమర్శించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. విరుపాపురం మాజీ సర్పంచి వీరేష్, ఆరెకల్ రామకృష్ణ, బుద్ధారెడ్డి, తిమ్మప్ప పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** మండలం లోని గౌడుగల్ గ్రామంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ జ్ఞానేష్ అధ్వర్యంలో 'ఇదేం ఖర్మ' నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసు కున్నారు. టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేష్, నియోజకవర్గ బీసీ సీనియర్ నాయకులు నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, కొండగేని వీరారెడ్డి, సాతనూరు కోసిగయ్య, పంపాపతి, నాడిగేని తాయన్న, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, వడ్డే రామన్న, లక్ష్మీకాంత్, గోపాల్, ఈరయ్య, భీమయ్య, లసుమయ్య, చిన్న ఈరయ్య, చిన్న భూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచి కృష్ణా రెడ్డి, వందగల్ మాజీ సర్పంచి నరసింహులు, జుమ్మలదిన్నె రాగయ్య, గౌడుగల్ నల్లన్న, నారాయణ, మాదేవ, మారెన్న, తెలుగు యువత నాడిగేని మహదేవ్, మైనారిటీ నాయకులు ఉసేని, గౌస్, ఎస్సీ సెల్ నాయకులు మారేష్, శాంతిరాజు, రాయప్ప, జాను, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, భూంపల్లి నీలకంఠ, దుద్ది నాగేష్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని జంపాపురం, ఐరనగల్, సజ్జలగూడెం గ్రామాలో 'ఇదేం ఖర్మ' నిర్వహించారు. టిడిపి బీసీ నాయకులు ఉల్లిగయ్య, ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి మాట్లాడారు. టిడిపి పట్టణ ప్రెసిడెంట్ చింతల గేని నర్సా రెడ్డి, పల్లెపాడు సర్పంచి రాజేంద్ర నాయుడు, జుమ్మలదిన్నె ఎంపిటిసి హనుమంతు, పులుసు శివన్న, పల్లెపాడు వెంకట రెడ్డి, గాలెం వీరేష్, నారాయణ, కోతుల నాగరాజు, పోతుల వీరారెడ్డి, బుజ్జి, కట్లగేరి వెంకటేష్, బసప్ప, బసవరాజు, హనుమంతు, చంద్రయ్య, నారాయణ, చంద్రయ్య, మూకప్ప, శ్రీరాములు, సొట్టయ్య, నరసయ్య, కోసిగయ్య, గణపతి పాల్గొన్నారు.

ఆదోనిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మీనాక్షి నాయుడు

కోసిగిలో మాట్లాడుతున్న పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని రూరల్ ఐసిడిఎస్ సిడిపిఒ నిర్మల దేవి తెలిపారు. గురువారం మండలం లోని వివిధ గ్రామాలకు సంబంధించి ఆమె వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలో మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు 2, జాలమంచి-1 (ఒసి), దిబ్బనకల్-2 (ఒసి), ఆయాలు గోనబావి (ఎస్సీ), బైచిగేరి-1 (ఒసి), సంతేకుడ్లూరు-3 (బీసీ-బి), కౌతాళం మండలంలో మెయిన్ కార్యకర్త కుంటనహాల్-2 (ఒసి) (ఇడబ్ల్యుఎస్), ఆయాలు సులేకేరి-1 (ఒసి) (ఇడబ్ల్యుఎస్), ఈర్లదిన్నె (బీసీ-డి), తిమ్మాపురం (ఒసి), ఎరిగేరి-1 (బీసీ-డి), ఎరిగేరి-2 (బీసీ-ఇ), బదినేహాళ్-1 (బీసీ-బి), కుంబాలనూర్-2 (ఒసి), కౌతాళం-3 (బీసీ-ఎ), పెద్దకడబూరు మండలం మెయిన్ అంగన్వాడీ కార్యకర్త బాపురం-3 (ఒసి), నౌనెకల్ (ఎస్సీ), చిన్నతుంబలం-2 (ఒసి), పెకలబేట (ఒసి), చిన్నతుంబలం-4 ఒసి (ఇడబ్ల్యుఎస్), బాపులదొడ్డి-1 (ఒసి), హెచ్.మురవని-2 (ఎస్సీ) ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు వివాహితులై ఉండాలన్నారు. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, స్థానికులై ఉండాలని తెలిపారు. ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డులో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయ పనివేళల్లో అందజేయాలని కోరారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో అక్రమ కట్టడాలు కూల్చివేసే ప్రక్రియ మొదలైందని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణం లోని బాలాజీ హాస్పిటల్, సాయిబాబా నగర్ స్కూల్ పక్కన కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. సచివాలయాల వారీగా అక్రమ కట్టడాలను గుర్తించామని తెలిపారు. అందులో భాగంగానే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు సమక్షంలో అప్రూవల్ ప్లాన్‌కు విరుద్ధంగా బాలాజీ హాస్పిటల్ వద్ద ఉన్న సెట్ బ్యాక్ డివిజన్ల ఫ్లోర్లను తొలగించినట్లు చెప్పారు. సాయిబాబా నగర్‌లో 40 అడుగుల రోడ్డులో గల దుకాణాలను అక్రమాలను తొలగించినట్లు తెలిపారు.

వైఎస్ఆర్ పింఛన్ కానుక పేదలకు వరం

- ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైఎస్ఆర్ పింఛన్ కానుక పేదలకు వరమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఉప్పర కల్యాణ మండపంలో వైఎస్ఆర్ పింఛన్ కానుక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముందుగా కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు, వారి కుటుంబాలకు అభినందనలు తెలిపారు. గతంలో పింఛన్లు పొందాలంటే జన్మభూమి కమిటీలు సిఫారసు చేయాల్సి ఉండేదని చెప్పారు. అలాగే సంవత్సరానికోసారి మాత్రమే ఇచ్చేవారని, ఎవరైనా పింఛనుదారులు చనిపోయినా వారి స్థానంలోనే కొత్తగా పింఛన్లు ఇచ్చేవారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నడూ లేనివిధంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి వాలంటీర్ల ద్వారా సంవత్సరానికి రెండుసార్లు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, కె.శివన్న, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య, కోశాధికారి తారా రాజశేఖర్, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

గోనెగండ్ల : గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. గురువారం గోనెగండ్ల ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో పింఛను కానుక చేపట్టారు. నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఇప్పటికే అన్ని విభాగాల్లో 9,139 పింఛన్లు ఉన్నాయని తెలిపారు. వాటికి అదనంగా ప్రస్తుతం అర్హులైన 324 మంది లబ్ధిదారులకు నూతన పింఛను అందజేసినట్లు చెప్పారు.

జాతీయ రహదారి అనుసంధానానికి చర్యలు : మండలంలో అంతర్గత రహదారులను మెరుగుపరచి మండలంలోని వివిధ గ్రామాల నుంచి గూడూరు, బెళగల్, పత్తికొండ ప్రాంతాలకు దూరాన్ని తగ్గించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఈ ప్రాంత ప్రజలు నంద్యాల వెళ్లాలంటే కర్నూలుకు వెళ్లి, నంద్యాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. దూరం పెరగడంతో పాటు అధిక సమయం వెచ్చించాల్సి వస్తుందని అన్నారు. ఎమ్మిగనూరు నుంచి గోనెగండ్ల, కోడుమూరు మీదుగా వెల్దుర్తికి రహదారిని అనుసంధానిస్తే దూరం తగ్గి, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. జాతీయ రహదారికి అనుసంధానిస్తే ఎలాంటి సమస్యలూ ఏర్పడినా కేంద్ర ప్రభుత్వమే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడుతుందని చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్నరావు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యల గురించి చర్చించినట్లు తెలిపారు. తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎంపిపి నసురుద్దీన్, వైస్ ఎంపిపి వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచి నాగేష్ నాయుడు, వైసిపి కన్వీనర్ దొరబాబు నాయుడు, ఎస్‌బి.మన్సూర్, యువజన నాయకులు బందే నవాజ్, గంజిహళ్లి తిరుమలరెడ్డి, మహేశ్వరరెడ్డి, హెచ్.కైరవాడి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాదరణను ఓర్వలేకనే చీకటి జిఒలు

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు - టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకో

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి అధినేత చంద్రబాబు సభలకు వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేకనే వైసిపి ప్రభుత్వం చీకటి జిఒను విడుదల చేసిందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మండిపడ్డారు. గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జారీ చేసిన జిఒ నెంబరు 1ని వ్యతిరేకిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు బుద్ధారెడ్డి, తిమ్మప్ప, స్వామినాథ్, వీరేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** టిడిపి ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చంద్రబాబును కుప్పంలో అడ్డుకోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. రోడ్లపై ర్యాలీలు, రోడ్ షోలు చేపట్టరాదని రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబరు 1ని జారీ చేసిందని తెలిపారు. ఆ జిఒతో చంద్రబాబుపై పోలీసులు జులుం ప్రదర్శించి అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ముందుగా కోట్ల క్యాంపు కార్యాలయం దగ్గర జిఒ కాపీలను దహనం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని జిఒను రద్దు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి నందవరం మండల నాయకులు మొదటి వీరారెడ్డి, తెలుగు మహిళా నాయకులు అగ్రహారం పార్వతమ్మ, గోకారమ్మ, టిడిపి పట్టణ నాయకులు ఎన్.సురేష్ కుమార్, బెస్త హనుమంతు, రుద్రాక్షల రంగన్న, టిడిపి పట్టణ ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, మదిరే పీర్ బాషా, మేటీ వలీ బాషా, గొరా బాష, మహబూబ్ బాషా, ఆఫ్గన్ వలీ బాషా, టిడిపి పట్టణ ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, సప్లయర్స్ బంగారప్ప, దర్జి మోషన్న, కంపాడు చిన్న రంగన్న, ఎస్.సాల్మన్, మాల మునిస్వామి, అల్వాల ప్రసాద్, పి.సురేష్, జాలవాడి ఏసన్న, టిడిపి ఎమ్మిగనూరు మండల నాయకులు మాచుమాన్ దొడ్డి శ్రీనివాసులు, బనవాసి శ్రీకాంత్ రెడ్డి, పార్లపల్లి పాపారాయుడు, కె.తిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు బిటి.చిన్న హనుమంతు, గూని నరసప్ప, కోట్ల క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జీలు కొడిగంటి శంకరన్న, ఎన్.ఆదెన్న పాల్గొన్నారు. **దేవనకొండ** టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఓటరు జాబితాలో పార్టీ సానుభూతిపరుల ఓట్లు ఉన్నాయా లేదా పరిశీలించాలని గ్రామస్థాయి నాయకులకు సూచించారు. నాయకులు బడిగింజల రంగన్న, ఉచ్చీరప్ప, మల్లికార్జున గౌడ్, నాగరాజు గౌడ్, సుంకన్న, మాజీ ఎంపిటిసిలు వీరేశ్, వెంకటేష్, గిడ్డయ్య గౌడ్, జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మలకన్న, డీలర్ బండ్లయ్య, సర్పంచులు బండ్లయ్య, చిన్న రామప్ప, హనుమంతు, ఎంపిటిసి తిమ్మప్ప, మస్తాన్, నాగేష్, తిమ్మప్ప, రాఘవేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య, తెలుగు యువత నాయకులు రాజసాహెబ్, ఖాసీం, ఐటిడిపి నాయకులు రామాంజిని పాల్గొన్నారు. **కౌతాళంలో** ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి మంత్రాలయం సీనియర్ నాయకులు ఉల్లిగయ్య మాట్లాడారు. కుప్పంలో చంద్రబాబు నాయుడు పర్యటనను చూసి రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గోవిందు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో జిఒ కాపీలను దహనం చేస్తున్న నాయకులు

దేవనకొండలో మాట్లాడుతున్న విజయభాస్కర్ గౌడ్

కౌతాళంలో మాట్లాడుతున్న ఉల్లిగయ్య

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 1009/ 2019

చిన్న అయ్యన్న. ...వాది

-Vs-

కురువ బుక్కల శివరాముడు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

కురువ బుక్కల శివరాముడు తండ్రి చిన్న రంగన్న, పర్ల గ్రామం, కల్లూరు (మం) కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా ప్రొనోట్ తాలూకు దావా మొత్తము రూ. 1,91,100/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 18-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 18-1-2023

G.శ్రీనివాసులు,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 887/ 2020

V. ప్రభాకర్. ...వాది

-Vs-

వల్లూరు క్రిష్ణ వగైరా. ...ప్రతివాదులు

3 వ ప్రతివాదికి దావా సమన్లు

3. A.మురళీ కృష్ణమూర్తి
తండ్రి A.సత్యనారాయణ రావు,
పవర్ ఆఫ్ అటర్నరీ ఏజంట్
M. మద్దమ్మ భర్త M. బంగన్న మరియు
M. సుబ్బన్న తండ్రి M. బంగన్న పసుపల గ్రామం, కర్నూలు (మం), కర్నూలు జిల్లా, ప్రస్తుతం ఇంటి నెం. 18/78K B. క్యాంప్, కర్నూలు.

పై నంబరు దావాలో వాది 2వ ప్రతివాది పేర 1వ ప్రతివాది 19-06-2020 వ తేదిన వ్రాయించి ఇచ్చిన విక్రయ దస్తావేజు చెల్లదని, 2,1వ ప్రతివాదులు గాని వారి తరపున మనుషులు గాని ప్లాటు నం. 73లో జరిపిన కట్టడములు చట్ట రిత్యా కాదని వాది యొక్క హక్కును భంగపరచకుండా వాది అనుభవించులాగున పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని మరియు 1వ ప్రతివాది షెడ్యులు దాఖలా ఆస్తిపైన మాండెటరీ ఇంజన్‌క్షన్ ఇస్తూ సదరు షెడ్యులులో చట్ట రిత్యా జరిపిన కట్టడములు తొలగించమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 19-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు: కర్నూలు జిల్లా కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు (మం) పసుపల గ్రామంలోని సర్వే నెం.305/A లో బాగం ప్లాటు నెం.73, తూర్పు- 20 అడుగుల రోడ్డు పడమర - ప్లాటు నెం.72, ఉత్తరం. 20 అడుగుల రోడ్డు, దక్షణం.- ప్లాటు నెం.74.

కొలతలు : తూర్పు- 20 అడుగులు, లేదా 6.0960 మీటర్లు, పడమర - 20 అడుగులు, లేదా 6.0960 మీటర్లు, ఉత్తరం- 55 అడుగులు, లేదా 16.7640 మీటర్లు, దక్షణం.- 55 అడుగులు, లేదా 16.7640 మొత్తం వస్తీరణం. 122.22 చ.అడుగులు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 19-1-2023

కాటం శ్రీనివాస రెడ్డి,
వాది పరం న్యాయవాది, కర్నూలు.

నాడు-నేడు పనులను త్వరగా ప్రారంభించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

నాడు–నేడు పనులను త్వరగా ప్రారంభించాలని ఎంఇఒ సుభాన్ కస్తూరిబా పాఠశాల సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాడు–నేడు పనులను త్వరగా పనులు ప్రారంభించాలని లేకపోతే నిధులు వెనక్కి వెళ్లిపోయే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, వర్క్ బుక్స్ రాసేందుకు ఉపాధ్యాయులు సూచనలిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 90 రోజులు మాత్రమే సమయం ఉందని, పరీక్షలు బాగా రాసేందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇటీవల పంపిణీ చేసిన బైజుస్ ట్యాబ్‌లు ఎలా పనిచేస్తున్నాయని, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

9న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించి బిజెపి ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ నెల 9న చేపట్టే నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తాలూకా రాజయ్య మాదిగ కోరారు. గురువారం బేతంచెర్లలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఎల్ జయరాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు నాగరాజు మాదిగ, శ్రీరాములు మాదిగ, తిమ్మయ్య మాదిగ, సాలన్న మాదిగ, బాలయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటేశ్వరమ్మ

గ్రామ అబివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఎంపిపి డి.వెంకటేశ్వరమ్మ, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్ అన్నారు. గురువారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. గ్రామంలో ఏ ఒక్కరి పెన్షన్లు తొలగించడం లేదని ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందేలా చూస్తామని వారు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ డి వాసు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా వైసిపి పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రుద్రవరం

అభివృద్ధే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. గురువారం రుద్రవరం సచివాలయం పరిధిలోని ఎస్సీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్, గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య, గంగిశెట్టి మద్దిలేటియ్య, బైరి బ్రహ్మం ,దేవగుడి జాకిర్ హుస్సేన్, ఏరువా కృష్ణమూర్తి, కొల్లం పుల్లయ్య, తాసిల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఉపాధి ఏపీఓ ప్రతాప్, పిఆర్ ఏఈ వెంకటరాముడు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రమోద్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** అవినీతి లేని పరిపాలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 41వ వార్డులో 71వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి వార్డు కౌన్సిలర్ ఉన్న రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ ఉన్న శేషయ్య, వార్డు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు శేషఫణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మండలంలోని గాజులపల్లె గ్రామంలో 2వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వితంతువు మహిళా మదార్ బీ తన భర్త చనిపోయి గత 12 సంవత్సరాలయినా వితంతు పింఛన్ రావటం లేదని ఎమ్మెల్యేకు విన్నవించింది. ఆయన తక్షణమే స్పందించి అధికారులను పింఛను మంజూరు చేయాలని ఆదేశించారు. అనంతరం గాజులపల్లి గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో వికలాంగ పిల్లలకు మంజూరైన సైకిల్లను ఎమ్మెల్యే అందజేశారు. మహానంది దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ వడుగూరి రామకృష్ణుడు, గజ్జ పెద్దపకీరయ్య, ఎంపీటీసీ చౌటుపల్లి నరసింహులు, సర్పంచి గడ్డం చంటి, తాసిల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుద్రవరంలో...

నంద్యాలలో..



మహానంది మండలంలో..

బాబు పర్యటనతో జగన్ గుండెల్లో వణుకు

- శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ర్యాలీలకు, సభలకు లభిస్తున్న ఆదరణకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుండెల్లో వణుకు మొదలైందని శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వంగాల శివరామి రెడ్డి పేర్కొన్నారు. గురువారం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు కుప్పంలో బాబు పర్యటనను ఆడుకోవడాన్ని నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో ఆత్మకూరులోని ఆర్టీసి బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. జీవో నంబర్.1 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత రాజారెడ్డి వారసత్వాలను పుణికి పుచ్చుకున్న సిఎం జగన్‌కు బ్రిటీషు వారి బుద్దులే వచ్చాయని ఎద్దేవా చేశారు. అందుకే బ్రిటీషు చట్టాలకు బూజు దులిపి అర్ధరాత్రి జీవో 1 తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ, నిరంకుశ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. జగన్ పనైపోయిందని, ప్రభుత్వంలో వణుకుపుట్టిందని, పోలీసులు ప్రజల కోసమే పని చేయాలని సూచించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరిముల్లా, రమేష్ గౌడ్, మల్లికార్జున, రామ్మూర్తి, శివ శంకర్ శర్మ, రాజేంద్రారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఎరువులు, క్రిమి సంహారక మందులు అమ్మితే చర్యలు

పగిడ్యాల : ప్రభుత్వ అనుమతులు లేని ఎరువులు, క్రిమి సంహారక మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏడిఏ ఆంజనేయ ఎరువుల దుకాణదారులకు హెచ్చరించారు. గురువారం పగిడ్యాలలోని మల్లికార్జున ఎరువుల దుకాణాన్ని, సహకార సంఘం సొసైటీ దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. రిజిస్టర్ పత్రాలు, ఇతర ధ్రువపత్రాలను పరిశీలించారు. రూ 4.21 లక్షల స్టాకును, వ్యవసాయ పరపతి సంఘం సొసైటీలో రూ 9.44 లక్షల స్టాక్‌ను అమ్మకాలని నిలుపుదల చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు తీసుకొని ఎరువులు విక్రయించాలని, అనుమతులు లేకుండా అమ్మకం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అన్న ప్రసాద వితరణకు రోజువారి మెనూ రూపొందించుకోవాలి : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం అన్నపూర్ణ భవనంలో భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణకు రోజువారి మెనూ ముందస్తుగా రూపొందించుకోవాలని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి లవన్న పర్యవేక్షకులు దేవికకు సూచించారు. గురువారం దేవస్థానంలోని అన్నపూర్ణ భవనంలో ప్రసాద వితరణ నిర్వహణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అన్న ప్రసాద వితరణ భవనంలోని వంటశాలను, కూరగాయలు నిల్వ ఉంచు గదిని, ప్రసాద వితరణ చేయబడే హాళ్లు, అన్నదానం సరుకులు నిల్వ ఉంచే స్టోర్ గదిని పరిశీలించారు. ఇఒ మాట్లాడుతూ ముఖ్యంగా కూరగాయలు తాజాగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంటలు రుచికరంగా ఉండాలన్నారు. వండిన ప్రతి వంటనూ ప్రతి భక్తుడికి అందేలా చూడాలన్నారు. సాయంకాలం అందించే అల్పాహారంలో ఇడ్లీలను కూడా అందజేయాలని సూచించారు. గతంలో కొనుగోలు చేసిన చపాతి తయారు చేసే మిషన్‌కు వెంటనే మరమ్మతులు చేయించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు సూచించారు. అల్పాహారంలో సందర్భానుసారంగా ఉత్తర భారతం నుండి వచ్చే భక్తులకు చపాతీలను కూడా అందించాలన్నారు. అన్న ప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా అందుకు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్న ప్రసాద వితరణ సజావుగా జరిగేలా పర్యవేక్షిస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు. అన్న ప్రసాదాలు వడ్డించే సిబ్బంది డ్రెస్ కోడ్ ఉపయోగించాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అన్న ప్రసాదాలను, అల్పాహారాలను అరటి ఆకులలో తప్పనిసరిగా వడ్డించాలని సూచించారు. శుచీ శుభ్రతకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నరసింహారెడ్డి, శ్రీశైల ప్రభ ఎడిటర్ డాక్టర్ సి.అనిల్ కుమార్, ఏఈ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా

జిఒ నెం 1ని రద్దు చేయాలి

పత్తికొండలో టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా

ప్రజాశక్తి-పత్తికొండ

టిడిపికి జనాల్లో వస్తున్న ఆదరణ చూసేభయపడి రాత్రికి రాత్రి తెచ్చిన చీకటి జీవో నెంబర్‌వన్ వెంటనే రద్దు చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిని వెంకట్‌రాముడు జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండ టిడిపి కార్యాలయం నుంచి జీవో నెంబర్ 1కు వ్యతిరేకిస్తూ టిడిపి నాయకులు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడారు. ప్రజా భిమానాన్ని ఇలాంటి చీకటి జీవోలతో వైసిపి ప్రభుత్వం అడ్డుకోలేదని వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ వన్‌ను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానాయుడు ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు సోమ్లానాయక్, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి ధనంజయ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

బడిబీచ్ వీధిలో రోడ్డు డ్రైనేజీ నిర్మాణం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరం ఆరో వార్డు బడిబీచ్ వీధిలో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ మేరకు వార్డు కార్పొరేటర్ షేక్ నీలోఫర్, వైసిపి వార్డు ఇన్చార్జి హకీమ్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. బడిబీచ్ ఏరియాలో గతంలో డ్రైనేజ్ నిండి నీళ్ళు రోడ్ పైన రావడంతో ప్రజలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. సమస్యను ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మేయర్ బివై.రామయ్య, అధికారుల దృష్టికి తేవడంతో తక్షణమే స్పందించి రూ. 8 లక్షలు మంజూరు చేశారన్నారు. కొత్త రోడ్లు డ్రెయిన్లు నిర్మించడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు, మేయర్‌కు, కమిషనర్‌కు, కార్పొరేటర్లకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

పత్తికొండలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి : టిడిపి

ప్రజాశక్తి-పత్తికొండ

పతికొండలో టిఎన్‌టియుసి నిరసన

పత్తికొండ పట్టణంలోని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా నాయకులు హనుమంత అధ్యక్షతన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి గుడిసె నరసింహులు పాల్గొన్నారు. అనంతరం వారు వైసిపి ప్రభుత్వంలో అరాచకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. రాష్ట్రంలో ఇసుక నిత్యవసర ధరలు విపరీతంగా పెరగడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15వ వార్డు తెలుగు యువత నాయకులు వీరేషు, మల్లేష్, రహిమాన్, హనుమన్న, బాష, అశోక్, ఆంజనేయులు మస్తాన్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్ ఖాన్ అన్నారు. కర్నూలు నగరం లోని 8వార్డు లో గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆయన గురువారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప తిరుగుతూ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. వార్డులో ప్రజలు చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా వాటిని అక్కడే ఉన్న అధికారులకు తెలిపి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో తెలుగుదేశం నాయకులు ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు వచ్చేవారని గెలిచిన తర్వాత పట్టించుకునే పాపాన పోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందించే విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాల వల్ల ఎంతో సంతోషంగా ఉన్నారని గడప గడప కార్యక్రమంలో ప్రజలు చూపుతున్న ఆదర అభిమానానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. వచ్చే 2024 ఎన్నికలలో కూడా వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వాకఫ్ బోర్డు జిల్లా సభ్యుడు అబ్రార్, నాయకులు షాకీర్, ఫరూఖ్, యూసుఫ్, బాసిత్, శ్రీను, ముస్తాక్, ఇమ్రాన్ అలీ,హుసేన్, మున్సి పల్ డీఈ గోపాలకష్ణ, ఏఈ రాచయ్య, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, మున్సిపల్ సిబ్బంది, కన్వీనర్స్, ఆర్ పి లు, ఓ బి లు, విద్యుత్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మానసిక వికలాంగులకు ఆర్థిక చేయూత

శ్రీ అవధూత రామిరెడ్డి తాత సంస్థాన్ ఆధ్వర్యంలో జనవరి నెల పింఛన్ దాతలకు నిర్వాహకులకు అభినందనలు

జిల్లా ముస్లిం మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరులోని మానసిక వికలాంగులకు నెలవారీగా అందజేస్తున్న పింఛన్లు జిల్లా ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్‌బాషా అందజేశారు. గురువారం పాత కల్లూరులోని శ్రీ ఆదిత్య విద్యా నిలయం ఆవరణలో ఎస్‌కె.బాషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్బాషా మాట్లాడుతూ ప్రతినెలా పించేన్ పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్‌కె. బాషాను సహకరిస్తున్న దాతలను అభినందించారు. ఈనెల కల్లూరు శ్రీఅవధూత రామిరెడ్డితాత సంస్థాన్ తాత 30వ ఆరాధన మహోత్సవాలు సందర్భంగా సంస్థాన్ నిర్వాహకులు దాసరి రామచంద్రారెడ్డి సహకారంతో ఈనెల పించేన్ పంపిణీ చేశామని ఎస్‌కె.బాషా తెలిపారు. తాత సంస్థాన్ నుంచి గత 10 సంవత్సరాలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం తాత 30వ ఆరాధన మహోత్సవాలు జనవరి15న ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటో గ్రాఫర్ మల్లికార్జున, ఎస్‌బిఎం క్యాటరింగ్ సంస్థ అధినేత జె.వీరేంద్ర కుమార్ (చిన్న), వంశీకుమార్, శివ, పాల్గొన్నారు.

చీకటి జీవోను రద్దు చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మాట్లాడుతున్న బుర్రవెంకటేశ్‌నాయుడు

ప్రతిపక్షాల గొంతు నొక్కి చీకటి జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని కర్నూలు టిడిపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ నాయుడు అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న సభలకు, ర్యాలీలకు భారీ ఎత్తున తరలివస్తున్న జన సందోహాన్ని చూసి రాష్ట్ర ప్రభుత్వం ఓర్వలేక పోతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కెందుకే దొడ్డి దారిన నల్లచట్టాలను తీసుకొచ్చిందన్నారు. దీన్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు తన సొంత నియోజకవర్గంలో పర్యటించకుండా పోలీసులను ద్వారా నోటీసులిప్పించి అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి తండ్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తే అందుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా భద్రత కల్పించిన చరిత్ర చంద్రబాబు నాయుడుదని అన్నారు. చంద్రబాబు తలుచుకుంటే జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసేవారా? అని ప్రశ్నించారు. కర్నూలు పార్లమెంటు టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.సయ్యద్, కర్నూలు పార్లమెంటు టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్షావలి, కర్నూలు మండలం ఐటిడిపి నాయకులు సయ్యద్‌బాషా, కర్నూలు మండలం తెలుగు యువత అధ్యక్షులు జి.నెహ్రూకుమార్, గార్గేయపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు డి సోఫిబేగ్, ప్రధాన కార్యదర్శి గంగారాం ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

శాప్ కబడ్డీ ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న సిఇఒ రమణ

శాప్ కబడ్డీ ఎంపిక పోటీలను ప్రారంభించిన సిఇఒ

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం కర్నూలులోని అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి శాప్ కబడ్డీ ఎంపిక పోటీలను సిఇఒ రమణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. సిఇఒ రమణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 7 తేదీ నుండి 8 తేదీ వరకు నెల్లూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి శాప్ కబడ్డీ పోటీలకు ఎంపిక చేసి పంపడం జరుగుతుందన్నారు రాష్ట్ర స్థాయిలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రధాన శిక్షకులు నటరాజ రావు, కబడ్డీ శిక్షకులు భూపతిరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

భాద్యతలు చేపట్టిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్లు

ప్రజాశక్తి- కర్నూలు లీగల్

నంద్యాల రైల్వే కోర్టుల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్లుగా గురువారం తమ భాద్యతలు చేపట్టారు. కర్నూలు అర్బన్ కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా ఎ. వెంకట్రామిరెడ్డి, కర్నూలు రూరల్ కోర్టుకు ఎం. రత్నం లు ఇప్పటివరకు ఇంచార్జి న్యాయమూర్తిగా ఉన్న టి. జ్యోష్ణాదేవి నుండి భాద్యతలు చేపట్టారు. గతవారం క్రితం ప్రభుత్వం వారిని నియమిస్తూ ఉత్తరువులు జారీ చేసింది. నంద్యాల రైల్వే కోర్టు జడ్జి పోస్ట్ గడచిన కొంత కాలంగా ఖాళీగా ఉండగా మద్దులేటీ స్వామి నియామకం తో భర్తీఅయింది. కొత్తగా భాద్యతలు చేపట్టిన వారికి పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

జస్టిస్ లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నారాయణరెడ్డి, నసీమకౌసర్

లోకాయుక్త జడ్జిని కలిసిన జిల్లా వినియోగదారుల కమిషన్

ప్రజాశక్తి-కర్నూలు లీగల్ : రాష్ట్ర లోకా యుక్త చైర్మన్ జస్టిస్ లక్ష్మారెడ్డిని జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు కె.కిషోర్ కుమార్, సభ్యులు నారాయణరెడ్డి, నసీమ కౌసర్‌లు గురువారం మర్యాద పూర్వకముగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని రాంపురం పాఠశాలలో వైసిపి నాయకులు గంగాధర్ ప్రభుత్వం అందచేసిన ట్యాబ్‌లను విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ రాష్ట్రం సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లను ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించాలనే ఉద్దేశంతో బైజుస్తో విద్యా అభ్యసించడం శుభ పరిణయం అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని లక్ష్యంతో సిఎం విద్యార్థులకు పెద్దపీట వేశారన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

జిల్లా ఓటర్లు @13.53 లక్షలు

- 50.50 శాతం మహిళలు, 49.47 శాతం పురుషులు
- నంద్యాల నియోజకవర్గంలోనే అధికం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాలో ఓటర్ల సంఖ్య 13.53 లక్షలకు చేరుకుంది. అందులో అధికంగా మహిళా ఓటర్లు 50.50 శాతం ఉండగా పురుష ఓటర్లు 49.47 శాతం ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి గురువారం ఆ వివరాలను విడుదల చేశారు. ఈ ఏడాది జనవరి 1 నాటికి సవరించిన ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో సాధారణ ఓటర్లు 13,51,120 మంది ఉన్నారు. వారిలో 6,67,127 మంది పురుష ఓటర్లు, 6,83,709 మంది మహిళా ఓటర్లు, 284 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం 2,803 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా వారిలో 2,750 మంది పురుషులు, 53 మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా జిల్లాలో 13,53,923 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 6,69,877 మంది పురుష ఓటర్లు, 6,83,762 మంది మహిళా ఓటర్లు, 284 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా నంద్యాల నియోజకవర్గంలో 2,60,195 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా శ్రీశైలం నియోజకవర్గంలో 1,93,682 మంది ఓటర్లు ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా ఓటర్లు ఇలా..

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
ఆళ్లగడ్డ	1,12,590	1,14,056	17	2,26,663
శ్రీశైలం	95,776	97,861	45	1,93,682
నందికొట్కూరు	1,04,478	1,06486	12	2,10,976
నంద్యాల	1,27,176	1,32,924	95	2,60,195
బనగానపల్లె	1,18,924	1,20,626	34	2,39,584
డోన్	1,10,933	1,11,809	81	2,22,823

ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం

-ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వ హాస్పిటల్‌లో రూ. 5 కోట్లతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్లను ఎంపీ, ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల జిల్లా అయిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో ప్రభుత్వ హాస్పిటల్ రూపురేఖలను మార్చి ప్రజలకు మంచి వైద్యాన్ని అందిస్తుండడం పట్ల ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారన్నారు. అధ్వాన పరిస్థితుల్లో ఉన్న ఈ హాస్పిటల్‌ను దాదాపు రూ. 5 కోట్లతో ప్రయివేట్‌కు దీటుగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఇంకా కొన్ని మిషన్లు రావాల్సి ఉందన్నారు. మొత్తం 7 ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడమే కాకుండా మరికొన్ని మరమ్మతులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, హాస్పిటల్ వైద్య అధికారులు, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి నాటకోత్సవాలు ప్రారంభిస్తున్న అతిథులు

రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు ప్రారంభం

- అలరించిన సాంఘిక నాటక ప్రదర్శనలు

ప్రజాశక్తి - నంద్యాల

అజో విభో కందాళం ఫౌండేషన్ (అమెరికా), కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల సంయుక్త నిర్వహణలో గురువారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఫౌండేషన్ 30వ వార్షిక సభ, రాష్ట్రస్థాయి నాటక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన అజో విబో కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పా జోస్యుల సత్యనారాయణ, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ నిర్వహణలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉత్సవాల కన్వీనర్ డి. ఎస్.ఎన్.మూర్తి నివేదిక సమర్పించగా, పోటీలో పాల్గొంటున్న నాటికలతో రూపొందించిన పుస్తకాన్ని వై.ఎస్. కే.ఎన్. స్వామి ఆవిష్కరించారు. పోటీ నాటికలను ప్రముఖ రంగస్థల కళాకారులు వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. మొదటి రోజు నాటక ప్రదర్శనలు చేసిన కళాకారులకు, అతిథులకు, నిర్వాహకులకు మధుమణి చారిటబుల్ ట్రస్ట్ తరఫున డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి భోజన వసతి కల్పించారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు : ప్రారంభ సభ తర్వాత బి. ఎమ్. రెడ్డి దర్శకత్వంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన మినిస్టర్ వత్తాండు నాటిక, గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన గంగోత్రి సంస్థ వైయస్సార్ అవార్డు గ్రహీత నాయుడు గోపి దర్శకత్వంలో ప్రదర్శించిన తెల్ల కలువ నల్ల కోయిల నాటిక, విజయవాడకు చెందిన హర్ష క్రియేషన్స్ వారు కత్తి శ్యాంప్రసాద్ దర్శకత్వంలో ప్రదర్శించిన స్వర్ణకమలాలు నాటిక ప్రేక్షకులను విశేషంగా అలరించి ఆకట్టుకున్నాయి.

సూర్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచర్ల

కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ పి.సూర్యనారాయణ ఆశయ సాధనకు ప్రతి కార్మిక నాయకుడు, కార్మికులు కృషి చేయాలని సిఐటియు పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులు బి.సంజీవ నాయుడు, ఎన్.బాలయ్య, ఎస్.రహంతుల్లా, ఎన్‌వి రమణ పేర్కొన్నారు. బేతంచర్ల మండలంలో ఎర్రజెండా వ్యవస్థాపకులు కామ్రేడ్ పి.సూర్యనారాయణ 35వ వర్ధంతి సందర్భంగా బేతంచెర్లలోని లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్‌లో లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, వై.ఎల్లయ్యల ఆధ్వర్యంలో సూర్యనారాయణ చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి లారీ వర్కర్స్ నాయకుడు బి.రామాంజనేయులు అధ్యక్షత వహించారు. అనంతరం మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో సూర్యనారాయణ సమాధి స్థూపం వద్దకు లారీ, ఆటో, భవన నిర్మాణ, ఆశ, అంగన్వాడీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు వైబి వెంకటేశ్వర్లు, వై ఎల్లయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఆర్ ఈశ్వరయ్య, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు జి శేబా, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఆర్ వెంకట్ లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్ హైమావతి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో స్వామి నాయుడు, ఎస్ఎ. కలాం, కాజా హుస్సేన్, వెంకటేష్ నాయక్, శ్రీనివాసులు, రాము నాయక్, గుంతకల్లు భాష, మల్లికార్జున, తిమ్మయ్య, పుల్లన్న, పాపారాయుడు, రామ్, మద్దిలేటి, వన్నూరు భాష, సురేష్, రోజా, చంద్రకళ, వెంకటలక్ష్మి, జలంధర్, శీను, రాజబాబు, నరసింహులు, చిన్న నరసింహులు వెంకటేశ్వర్లు, శేషు, రషీద్, దేవా నాయక్, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఆధార్ అనుసంధానం చేసుకోండి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద 13వ విడత సొమ్ము త్వరలో విడుదల కానున్నదని, ఆధార్ అనుసంధానం చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి టి మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో 2,28,505 మంది రైతులకు గాను 12వ విడతల వరకు 1,77,284 మంది రైతులు లబ్ధి పొందారని, మిగతా 51,221 మంది రైతులు ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి ఈకెవైసి, 4,970 మంది రైతులు బ్యాంకును సందర్శించి ఆధార్ అనుసంధానం, ఆధార్ తప్పుగా నమోదు అయిన 838 రైతులు కమ్యూనిటీ సర్వీస్ సెంటర్లో సరి చేయించుకోవాలన్నారు.

గుంతలమయంగా జాతీయ రహదారి

- రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు
- ప్రమాదం అంచున ప్రయాణాలు - పట్టించుకోని సంబంధిత అధికారులు

జాతీయ రహదారిపై ఏర్పడిన పెద్ద గుంత

ప్రజాశక్తి - అవుకు

అవుకు నుండి తాడపత్రికి వెళ్లే జాతీయ రహదారి గుంతలమయంగా మారింది. ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారి ఆర్అండ్‌బి నుండి జాతీయ రహదారిగా దాదాపు ఐదు సంవత్సరాల కిందట 54-4డి పేరుతో ప్రకటించారు. ప్రభుత్వం జాతీయ రహదారిగా ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. జాతీయ రహదారిగా ప్రకటించినప్పటి నుండి రోడ్డు గుంతలమయమై రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారిందని ప్రయాణికులు, వాహనచోదకులు వాపోతున్నారు. బనగానపల్లె నుండి కొలిమిగుండ్ల వరకు వెళ్లే రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడి చాలా ఇబ్బందికరంగా మారిందని, గుండ్ల సింగవరం, అవుకు, చెర్లోపల్లి, రామాపురం గ్రామాలలో రహదారి పూర్తిగా ధ్వంసమై ప్రయాణానికి చాలా ఇబ్బందికంగా ఉండడంతో గర్భిణులు, వృద్ధులు ప్రయాణం చేసేందుకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మండల సర్వసభ్య సమావేశాల్లో కూడా ఈ రోడ్డుపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం ఫలితం లేదని స్థానిక నాయకులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి అధికారులు మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని దాదాపు రెండు నెలల కిందట చెప్పినా నేటి వరకు కూడా ఎటువంటి పనులకు నోచుకోక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శంగా చెప్పవచ్చు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు మలుపుల వద్ద ఏమాత్రం కనిపించడం లేదని ద్విచక్రవాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి రామాపురం నుండి బనగానపల్లె వరకూ రోడ్డు మరమ్మతులు పూర్తి స్థాయిలో చేసి ప్రయాణాలకు ఎటువంటి అటంకాలు కలగకుండా మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి

రామాపురం నుండి బనగానపల్లెకు వెళ్లేందుకు రోడ్డు గుంతలమయమై ద్విచక్ర వాహనంపై వెళ్లేందుకు చాలా ఇబ్బందిగా ఉంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనం నడిపేందుకు కూడా వీలు లేకుండా ఉంది. అధికారులు త్వరగా స్పందించి మరమ్మతులు చేయించాలి.

- నాగరాజు, సంఘపట్నం గ్రామం.

చెట్లతో మూసుకుపోతున్న రహదారి

అవుకు నుండి బనగానపల్లె వెళ్లే రహదారి ఇరువైపులా చెట్లు వేపుగా పెరిగి ప్రయాణాలకు ఆటంకం కలుగుతుంది. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా చెట్లు ఏపుగా పెరిగి రోడ్డును ఆక్రమించాయి. రోడ్డుపై కూడా అక్కడక్కడ పెద్దపెద్ద గుంతలు ఏర్పడి చాలామంది వాహన చోదకులు కింద పడిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు త్వరగా స్పందించి చెట్లను తొలగించి, రోడ్డుకు మరమ్మతులు చేయించి వాహన చోదకులను ప్రమాదాల నుండి కాపాడాలి.

- చిన్న మధు, శివవరం గ్రామం.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి ఏసురత్నం

అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించండి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

కోటీశ్వరులకు ఊడిగం చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజానీకంతోపాటు వ్యాపార వర్గాలను సైతం సమస్యలతో ముంచెత్తుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే ఆయుధంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం నాయకుడు ఎన్ స్వాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ఏం పని చేసినా సమర్థిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతంగా పన్నుల భారం వేస్తోందన్నారు. రాష్ట్రంలో నవరత్నాలు తప్ప మరో రత్నం రాష్ట్ర ప్రభుత్వానికి కనబడటం లేదన్నారు. అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ నాయకులు మంజుల, మీనాక్షమ్మ, ఏ సురేంద్రబాబు, డి రామ్ నాయక్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీలో కందిపప్పు, చక్కెర కరువు

- బియ్యంతోనే సరిపెడుతున్న ప్రభుత్వం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలకు అందజేస్తున్న నిత్యవసర సరుకుల్లో కందిపప్పు, చక్కెర కనిపించడం లేదు. బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. బండిఆత్మకూరు మండలంలోని 20 గ్రామపంచాయతీలలో ఏఏపి, ఏఏవై, పిహెచ్‌హెచ్ కేటగిరీలుగా రేషన్ కార్డులు ఉన్నాయి. నాలుగు నెలలుగా లబ్ధిదారులకు బియ్యం తప్ప చెక్కర, కందిపప్పు, నూనె, చింతపండు, ఉప్పు తదితర నిత్యవసర వస్తువులను ప్రభుత్వం పంపిణీ చేయకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలలుగా రేషన్ బియ్యంతోనే సరిపెడుతున్న ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ఇతర సరుకులు ఇవ్వకపోవడంతో బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు వెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పేద కుటుంబాలు పెరిగిన అధిక ధరలతో జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా ప్రభుత్వం నిత్యాసర సరుకులైన నూనె, కందిపప్పు, చక్కెర, చింతపండు, గోధుమలు పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎపి రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, వ్యవసాయ అధికారి అయుబ్ భాషాలు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ నిత్యం రైతుల్లో ఉంటూ వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, మార్కెట్, సాగునీరు, పంట రుణాలు మొదలు సమస్యల పట్ల రైతుల్లో అవగాహన కలిగిస్తూ, సంబంధిత అధికారుల ద్వారా వారి సమస్యల పరిష్కారం చేయించే దిశగా కృషి చేస్తున్న సంఘం ఎపి రైతు సంఘం అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించే విధంగా వారికి అవగాహన కల్పిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వారిని సంఘటితం చేస్తూ వారి హక్కుల కోసం పోరాటంలో ముందున్నది రైతు సంఘమన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామ చంద్రుడు, జిల్లా నాయకులు సురేష్, మార్క్ పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

గణిత ఫోరం వారి క్యాలెండర్ ఆవిష్కరణ

ఏపి గణితం ఫోరం-2023 క్యాలెండర్‌ను నంద్యాల డిఇఒ అనురాధ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ క్యాలెండర్ వైవిధ్యంగా, విజ్ఞానభరితంగా ఉందని ప్రశంసించారు. ఇటువంటివి విద్యార్థులలో గణితం పై ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎంఫ్ జిల్లా సభ్యులు ఎంపి.మల్లారెడ్డి, పి.వెంకట సుబ్బయ్య, ఎస్.జగన్ మోహన్ రెడ్డి, ఎం.కుపేంద్ర, డి.సతీష్, కె.మధుసూదన్, ఎం.విజయ విద్యావతి, పలువురు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- రాష్ట్రంలో 175 స్థానాల్లో విజయం సాధించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, రాష్ట్రంలోని 175 స్థానాలలో విజయం సాధించాలని వైసిపి ఉమ్మడి కర్నూల్ జిల్లా ల అబ్జర్వర్ లు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ అఫ్జల్ ఖాన్‌లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో నియోజకవర్గంలోని వైసిపి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నట్లు తెలిపారు. బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లో నాప రాతి పరిశ్రమపై కొన్ని వేల కుటుంబాలు జీవనాధారం చేస్తున్నారని, మైనింగ్‌పై సెస్సు తగ్గించడానికి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అవుకు, బనగానపల్లె మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్ రెడ్డి, మానసవీణ, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, అవుకు, బనగానపల్లె, కొలిమిగుండ్ల వైసీపీ మండల కన్వీనర్లు కాటసాని తిరుపాల్ రెడ్డి, గుండం నాగేశ్వర రెడ్డి ,అంబటి గురివిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి , జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వైఎస్సార్ బీమా పరిహారం అందజేత

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని చింతలాయపల్లి గ్రామానికి చెందిన శ్రీగిరి సుధాకర్ మృతి చెందడంతో ఆయన భార్యకి ఈశ్వరమ్మకు, చిన్నంపల్లికి చెందిన బాలరాజు భార్య బాలుగురుమ్మలకు వైఎస్సార్ బీమా పథకం కింద నగదును వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి మాట్లాడుతూ గతంలో తక్షణ సహాయం కింద పదివేలు అందించగా ఇప్పుడు రూ. 90,000 అందించినట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి భార్గవి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ తబ్రేజ్ రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైసిపి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్యాలెండర్‌గా ముద్రించడం అభినందనీయమన్నారు. నాలుగవ వార్డు కౌన్సిలర్ తబ్రెజ్ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారని అభినందించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ వార్డు ప్రజలకు తాను చేసిన కార్యక్రమాలను చూపించడంతో పాటు అందరి నాయకుల ఫొటోలతో ప్రతి ఇంటికి క్యాలెండర్ పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. వార్డు కౌన్సిలర్ తబ్రేజ్ మాట్లాడుతూ తన వార్డులో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలనే తపనతో ఖర్చుకు వెనుకాడకుండా క్యాలెండర్‌ను రూపొందించినట్లు తెలిపారు. వార్డులో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలు సంవత్సరం అంతా గుర్తించుకోవాలని, అలాగే అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిన్న రామయ్య, తిరువీధి సురేష్, సుమశ్రీ రవి, గౌండ రసూల్, అక్బర్, నాగ పుల్లయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్

చల్లా భవన్ వద్ద ఉన్న భద్రత సిబ్బంది

జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మికి కట్టుదిట్టమైన భద్రత

- ఇంటి చుట్టూ పోలీస్ వలయం

ప్రజాశక్తి - అవుకు

దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మికి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. జనవరి 1న దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చల్లా కుటుంబం రెండు వర్గాలుగా విడిపోయాయి. ఈ పరిణామాల మధ్య చల్లా శ్రీలక్ష్మి తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్మోహన్ రెడ్డిని కలిసి కుటుంబ సభ్యుల మధ్య జరిగిన గొడవలను వివరించారు. ఈ నేపథ్యంలోనే సిఎం ఆదేశాల మేరకు చల్లా శ్రీలక్ష్మికి వన్ ప్లస్, వన్ గన్మెన్, టు ప్లస్ టు ఏఆర్ పోలీసులను కేటాయించారు. గురువారం అదనంగా మరో 10 మంది స్పెషల్ పార్టీ పోలీసులతో చల్లా భవన్ వద్ద పికెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డిని స్థానిక విలేకరులు సంప్రదించగా ఆయన మాట్లాడుతూ చల్లా కుటుంబంలో జరిగిన మనస్పర్థల నేపథ్యంలో ప్రభుత్వం చల్లా శ్రీలక్ష్మికి ఆరుగురు భద్రతా సిబ్బందితో భద్రత ఏర్పాటు చేయగా, అదనంగా మరో పది మంది స్పెషల్ పార్టీ పోలీసులతో పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తుగా ఎటువంటి అల్లర్లు చోటు చేసుకోకుండా పికెట్ను కట్టుదిట్టమైన భద్రత మధ్య ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పికెట్‌ను ఏర్పాటు చేయడంతో చల్లా కుటుంబంలో ఏమి జరుగుతుందోనన్న చర్చ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలు దూరమవుతాయని ఎంపిడిఒ మేరీ, వైద్యాధికారి సౌజన్య లక్ష్మి తెలిపారు. గురువారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. పలువురికి డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేశారు. ఎవరికి ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదు. అనంతరం వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకి అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ జమీలాభి, ఎంపీటీసీ ముబీనా బేగం, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, పాఠశాల హెచ్ఎం నారాయణ, పంచాయతీ కార్యదర్శి షహీన్ సా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షేక్ అబ్దుల్ రెహమాన్

ఆవాజ్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

డోన్ : గుంటూరులో ఈ నెల 8, 9వ తేదీలలో జరిగే ఆవాజ్ రెండవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం డోన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రెహమాన్ కోరారు. గురువారం స్థానిక ఆవాజ్ కార్యాలయంలో రహమతుల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవాజ్ రాష్ట్ర మహాసభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో అక్బర్ బాషా, హబీబ్ భాషా, మస్తాన్వలి, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

కోవెలకుంట్ల : పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఉస్మాన్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ జిసి ఆర్ సూర్యనారాయణ రెడ్డి ఉస్మాన్ మృతదేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు పంచాయతీ తరపున రూ. 15 వేలు అందజేశారు.

కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

గడివేముల : గడివేములలో బొంతల సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కీర్తిశేషులుబొంతల సుబ్బరాయుడు సేవా సమితి ఆధ్వర్యంలో కుమారుడు బొంతల మధుసూదన్ గుప్తా. బొంతల సుధాకర్, బొంతల ప్రసాద్ లక్ష్మన్నర సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి. చిందుకూర్ వెంకటకృష్ణారెడ్డి, దుర్వేసి బండపల్లి రమేష్, గడిగరేవుల సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, బొల్లవరం భూపాల్ రెడ్డి .సివి రమణయ్య .దేశం సంజీవరెడ్డి. నంద్యాల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఎలు చెల్లించాలి

గోస్పాడు : పెండింగు డిఎలు చెల్లించాలని పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ మెడికల్ బిల్లులు, ఏపిజిఎల్ఐపిఎస్ లోన్లు త్వరగా చెల్లించాలని దరఖాస్తు చేసుకున్న వారికి మొత్తం జమ చేయాలన్నారు. ఈ నెల 16వ తేదీ కనుమ పండుగ ఉన్నందుకు సంక్రాంతి సెలవులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నంద్యాల రూరల్ : నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచి బాల ఓబులేష్ తెలిపారు. గురువారం సర్పంచి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పలు అభివృద్ధి అంశాలు, నూతన పెన్షన్ల లబ్ధిదారుల వివరాలు తెలియజేశారు. ప్రజలు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అక్బర్ వలి, ఈఓఆర్డి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి రషీద్ భాష, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పనులు నాణ్యతతో చేపట్టాలి

పగిడ్యాల : ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సిఇఒ రమణ, పోలీస్ హౌసింగ్ డిఇ సుదర్శన్ బాబు, శాప్ ఇఇ రంగయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం పగిడ్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియాం నిర్మాణం పనులను వారు పరిశీలించారు. స్టేడియం నిర్మాణం పనులు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. పనులను పరిశీలించి వారు సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

బనగానపల్లె : మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాతపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పిఎంఎస్ఆర్ఐ అబ్జర్వేషన్‌లో భాగంగా స్టేట్ అబ్జర్వర్ శామల్ గురువారం పరిశీలించారు. మౌలిక వసతులు, విద్యార్థుల సమదుస్తులు, యూనిఫామ్స్, జెవికె మెటీరియల్ తదితర వాటిని పరిశీలించారు. నంద్యాల జిల్లా అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ యూనస్ భాష, ఎంఇఒ పి.స్వరూప, సిఆర్‌పిలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని తమ్మరాజుపల్లె ఆదర్శ పాఠశాలను రాష్ట్ర పరిశీలకులు డిప్యూటీ డైరెక్టర్ సామెల్ తనిఖీ చేశారు. మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ఎంఇఒ కోటయ్య, సిఆర్‌పిలు నాగరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడులోని ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఎంపిపి లాలం రమేష్, ఎంపిడిఒ అమానుల్లా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో పాటు నేడు సమాజంలోని అన్ని వర్గాల వారి నుండి ప్రశంసలను, మన్ననలను పొందుతుందని తెలిపారు. దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది సూపరింటెంట్ ఉమర్, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, చౌడయ్యలు పాల్గొన్నారు.

పాణ్యం : ప్రజాశక్తి క్యాలెండర్‌ను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజాల పక్షాన నిలుస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాశక్తి విలేకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లాలం రమేష్, ఎంపీడీవో అమానుల్లా తదితరులు

పాణ్యం : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

కర్నూలు కార్పొరేషన్ హాలును పరిశీలిస్తున్న డోన్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఇంజినీర్లు, కౌన్సిలర్లు

రూ.4.5 కోట్లతో డోన్ కౌన్సిల్ హాలు నిర్మాణం

ప్రజాశక్తి - డోన్

డోన్ మున్సిపాలిటీలోని నూనత కౌన్సిల్ హాలు రూ.4.5 కోట్లతో నిర్మిస్తున్నామని మున్సిపల్ ఛైర్మన సప్తశైల్ రాజేష్ తెలిపారు. కర్నూలు కార్పొరేషన్ మీటింగు హాలు మాదిరిగా నిర్మించేందుకు గురువారం కర్నూలుకు వెళ్లి సమావేశ కౌన్సిల్ హాలును పరిశీలించామని ఆయన తెలిపారు. కౌన్సిల్ హాలుకు కావల్సిన అన్ని హంగులు ఉండేలా నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇ చంద్రమోహన్, డిఇ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, సాదిక్ ఉన్నట్లు పేర్కొన్నారు.

నూతన బస్ సర్వీసును ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరులోని ఆర్‌టిసి డిపోలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు బస్ సర్వీసులను ఆర్టీసీ డిఎం నాగేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ గురువారం ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలరు ధర్మారెడ్డి, జాకీర్ హుసేన్, వైసిపి నాయకులు తమ్మడపల్లి విక్టర్, పెరుమాళ్ళ జాన్ , ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని టెక్కెలో ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని, స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్‌చేశారు. గురువారం పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న కార్తీక్ ప్రణయ్ మెట్ల పైనుంచి జారి కింద పడి ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లాడని, విద్యార్థికి అవసరమైన నాణ్యమైన వైద్యం పాఠశాల యాజమాన్యమే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాల నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యంపైన చర్యలు తీసుకోవడం లేదు ఎందుకని ప్రశ్నించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు జరిగిన ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు మధు కిరణ్,సుమంత్, వీర మధు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వహించిన నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రాంబాబు విద్యా శాఖ అధికారులను డిమాండ్ చేశారు. డివిజన్ నాయకులు సతీష్, శివ, చెన్నయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జీవో నెంబర్ 1 ప్రతులు దగ్ధం

ప్రజాశక్తి - నందికొట్కూరు

ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హరించి వేయడం రాజ్యాంగ విరుద్ధమని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం టిడిపి కార్యాలయం వద్ద సిఎం జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన జీవో నెంబర్ 1 ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఐ టీడీపీ అధ్యక్షులు ముర్తుజావలి, లీగల్ సెల్ నాయకులు జాకీర్ హుస్సేన్, ఎస్సీ సెల్ నాయకులు జై సూర్య, నాయకులు పాల్గొన్నారు. **డోన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోలేక ప్రతి పక్షాల గొంతు నొక్కే విధంగా తెచ్చిన చీకటి జీవో నెంబర్ 1ను తక్షణమే రద్దు చేయాలని జెఎస్‌పి డోన్ నాయకులు బాలు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ జీవో రద్దు చేయకపోతే పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా తగిన విధంగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

టిడిపి ప్రభంజనాన్ని అడ్డుకోలేరు : మాజీ మంత్రి

ప్రజాశక్తి - చాగలమర్రి

రానున్న ఎన్నికలో టిడిపి ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని రాంపల్లెలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ ఇంటింటికి వెళ్ళి వైసిపి అరాచకాలను, ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభలకు వచ్చే జనాలను చూసి ఓర్వలేక సిఎం చీకటి జిఓను తీసుకరావడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో పోలీసులు అడ్డుకున్నా ప్రజలు భయపడ కుండా తండోపతండాలుగా తరలివచ్చి మద్దతు తెలిపారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్‌బాష,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ పరమేశ్వరమ్మ, శివారెడ్డి, లక్ష్మిరెడ్డి, క్రిష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రంగ ప్రతాపరెడ్డి, రంగనాధరెడ్డి, సుదర్శనరెడ్డి, నరసింహా రెడ్డి, సంజీవరెడ్డి, కొలిమి ఉసేన్‌వలి, షరీఫ్, మౌళాలి, గురుశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస రెడ్డి, సల్లా నాగరాజు, అబ్దుల్లా, గఫార్, ఖలీల్, అజీం, నాగశేషు, మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, నాగూర్, జెట్టి నాగరాజు, సుధాకర్, ఇన్నారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచర్లలోని 9వ వార్డులో టిడిపి నాయకులు టైలర్ రాముడు, ఆవుల రామకృష్ణ, చింతకాయల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి షేక్షావలి, కాకర్ల తిరుమలేశావతారి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముస్లిం నాయకులు జాకీరుల్లా బేగ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, డోన్ నియోజకవర్గం వాణిజ్య కమిటీ అధ్యక్షుడు రేగటి భీమారెడ్డి, బుగ్గాన పల్లె రమేష్ రామ్మూర్తి, నంద్యాల మధు, నాగేశ్వర్ రెడ్డి, అరుణ్ కుమార్, కానాల అంజి తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని ఉమ్మాయిపల్లె తండా, ఉమ్మాయి పల్లె గ్రామంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జీ నంద్యాల రామేశ్వర రెడ్డి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని ప్రజలు కోరారు. టిడిపి యువత కార్యదర్శి ఎస్ రాముమోహన్ నాయక్, గోపాల్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా :** తూడిచెర్ల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి నాయకులు ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికార ప్రతినిధి కాకరవాల చిన్న వెంకటస్వామి, కడియం సురేష్ బాబు, కె.వేణుగోపాల్, కడియం సంపత్ కుమార్, కావుల శంకర్, పెద్ద దస్తగిరి, చిన్నదస్తగిరి, శంకర్, అహ్మద్ మహమ్మద్, రఫీ, జములయ్య, సంజన, రాజు, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

చాగలమర్రి : రాంపల్లెలో ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న

కొలిమిగుండ్ల : ఇదేం కర్మ మన రాష్ట్రానికి టిడిపి క్లస్టర్ ఇంచార్జీ నంద్యాల రామేశ్వర రెడ్డి

JDr No. 1

డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

Summons to JDr No.1
స్వతహాగా హాజరగుటకు సమ్మను,
సివిల్ ప్రొసీజర్ కోడ్ 5వ ఆర్డర్–3వ విధి

E.P. No. 16/22 O.S. No. 256/2019

జి.బజయ్య ...... వాది/DHr

యెదిరి

పి. చక్రవర్తి వగైరా
పురుకూరి చక్రవర్తి

S/o. కృపాప్రసాద్‌రావు

K.H. Helper
Section Engineer Signal,
Pakala, Chittur Dist.
Now R/o. Bugganapalli Rly Station,
Betamcherla (M), Nandyala Dist.

.... ప్రతివాది/ప్రతివాదులు JDr No.1

వాది అనే వారు తెలపడం కొరకు నిమిత్తము మీ మీద వాజ్యము తెచ్చినందువలన సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు 2023 వ.సం. 1వ నెల 19 తారీఖున పగలు 10–30 గంటలకు మీరు స్వతహాగా గాని, వకీలు ద్వారా గాని ఈ కోర్టులో హాజరు అయ్యేటట్లు ఇందు వలన మీకు ఆజ్ఞాపించడమైనది. మీ ప్రతి వాదనకు ఆధారంగా మీరు నమ్మడమునకు ఉద్దేశించి యుండే దస్తావేజులన్నింటిని ఆరోజున హాజరుపర్చుటకు మీరు ఉత్తర్వు చేయడమైనది.

పైన చెప్పబడిన దినమందు మీరు హాజరు కాకుండా తప్పిపోయే ఎడల మీ పరోక్షమందు ఆ వ్యాజ్యమును విమర్శజేసి తీర్మానించబడమవునని మీరు తెలుపుకోవలసినది. ముద్రయున్నూ వేయబడినది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 19-01-2023

S.T. Haroon
Advocate for Decree Holder,
Dhone, Nandyala Dist.
Cell : 9440534001

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో వృత్తినే దైవంగా భావించి విధులు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, అందరూ కృషి చేసి విద్యాభివద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే.సత్య ప్రకాష్, మండల శాఖ అధ్యక్షుడు ఎన్.ప్రతాప్,ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సి.కృష్ణయ్య, జె. విజయ, గౌరవాధ్యక్షుడు బి. సుధాకర్, ఆర్థిక కార్యదర్శి విజయ్ కుమార్, నాయకులు ఎన్.సతీష్ కుమార్, కే.మల్లికార్జున, కె.గోపాల్, వీర కుమార్ రెడ్డి, జి. డేవిడ్ నెహెమ్యా, పూజారి శ్రీనివాసులు,లక్ష్మీ నాయక్, ఆగస్టీస్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఐ.ఏ.నం. 48/2020 ఇన్ ఓ.యస్ నం. 159/2019

గాడి లక్ష్మి దేవి. ...వాది/పిటీషనర్

వర్సెస్

వై.నాగిరెడ్డి (డైడ్) అతని వారసులు.

...ప్రతివాది/రేస్పాండెంట్

నోటీస్ టు ది రేస్పాండెంట్ నెం.6

శ్రీమతి ఎల్లాల స్వప్న D/o లేట్ నాగిరెడ్డి,
W/o అమరేశ్వర రెడ్డి వయస్సు 23 సంII, హిందూ,
గృహిణి, ఇంటి నం.5–58/1, రైతు నగరం గ్రామం
మరియు పోస్ట్, నంద్యాల జిల్లా.

పైన తెలిపిన వాది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పైన తెలిపిన వై.నాగిరెడ్డి పై ప్రామిసరి నోటు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో వై. నాగిరెడ్డి మరణించినందున అతని వారసులు గా చేర్చుటకై పైన తెలిపిన కోర్టు లో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను నందు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 6 వ రేస్పాండెంట్ అయిన నీకు కోర్టు వారినుండి ఎన్ని నోటీసులు పంపించినా కూడా నీవు తీసుకొనకపోవడం వలన, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసులు ప్రకటించడమైనది. కావున పైన తెలిపిన కోర్టు నందు 20.01.2023 వతేదీన ఉ. 10.30 ని లకు నీవు గాని, నీ తరువున న్యాయవాదిగానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 20-01-2023.

ఇట్లు
యం. మురళీ మోహన్,
బి.నగేశ్,
వాది/పిటీషనర్ తరపున,
న్యాయవాదులు, ఆత్మకూరు, నంద్యాల జిల్లా
మొబైల్ నెం. 9849634427,9866949355

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఐ.ఏ.నం. 23/2020 ఇన్ ఓ.యస్ నం. 156/2019

కె.శారదమ్మ.
...వాది/పిటీషనర్

వర్సెస్

వై.నాగిరెడ్డి (డైడ్) అతని వారసులు.

...ప్రతివాది/రేస్పాండెంట్

నోటీస్ టు ది రేస్పాండెంట్ నెం.6

శ్రీమతి ఎల్లాల స్వప్న D/o లేట్ నాగిరెడ్డి,
W/o అమరేశ్వర రెడ్డి వయస్సు 23 సంII, హిందూ,
గృహిణి, ఇంటి నం.5–58/1, రైతు నగరం గ్రామం
మరియు పోస్ట్, నంద్యాల జిల్లా.

పైన తెలిపిన వాది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పైన తెలిపిన వై.నాగిరెడ్డి పై ప్రామిసరి నోటు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో వై. నాగిరెడ్డి మరణించినందున అతని వారసులు గా చేర్చుటకై పైన తెలిపిన కోర్టు లో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను నందు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 6 వ రేస్పాండెంట్ అయిన నీకు కోర్టు వారినుండి ఎన్ని నోటీసులు పంపించినా కూడా నీవు తీసుకొనకపోవడం వలన, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసులు ప్రకటించడమైనది. కావున పైన తెలిపిన కోర్టు నందు 20.01.2023 వతేదీన ఉ. 10.30 ని లకు నీవు గాని, నీ తరువున న్యాయవాదిగానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 20-01-2023.

ఇట్లు
యం. మురళీ మోహన్,
బి.నగేశ్,
వాది/పిటీషనర్ తరపున,
న్యాయవాదులు, ఆత్మకూరు, నంద్యాల జిల్లా

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఐ.ఏ.నం. 46/2020 ఇన్ ఓ.యస్ నం. 157/2019

యం.భాస్కర్ రెడ్డి. ...వాది/పిటీషనర్

వర్సెస్

వై.నాగిరెడ్డి (డైడ్) అతని వారసులు.

...ప్రతివాది/రేస్పాండెంట్

నోటీస్ టు ది రేస్పాండెంట్ నెం.6

శ్రీమతి ఎల్లాల స్వప్న D/o లేట్ నాగిరెడ్డి,
W/o అమరేశ్వర రెడ్డి వయస్సు 23 సంII, హిందూ,
గృహిణి, ఇంటి నం.5–58/1, రైతు నగరం గ్రామం
మరియు పోస్ట్, నంద్యాల జిల్లా.

పైన తెలిపిన వాది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పైన తెలిపిన వై.నాగిరెడ్డి పై ప్రామిసరి నోటు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో వై. నాగిరెడ్డి మరణించినందున అతని వారసులు గా చేర్చుటకై పైన తెలిపిన కోర్టు లో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను నందు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 6 వ రేస్పాండెంట్ అయిన నీకు కోర్టు వారినుండి ఎన్ని నోటీసులు పంపించినా కూడా నీవు తీసుకొనకపోవడం వలన, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసులు ప్రకటించడమైనది. కావున పైన తెలిపిన కోర్టు నందు 20.01.2023 వతేదీన ఉ. 10.30 ని లకు నీవు గాని, నీ తరువున న్యాయవాదిగానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 20-01-2023.

ఇట్లు
యం. మురళీ మోహన్,
బి.నగేశ్,
వాది/పిటీషనర్ తరపున,
న్యాయవాదులు, ఆత్మకూరు, నంద్యాల జిల్లా

అర్హులందరికీ పింఛన్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పగిడ్యాల

అర్హులైన వారందరికీ పింఛన్లు అందించడమే వైసిపి ప్రభుత్వం ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ అన్నారు. గురువారం పగిడ్యాలలోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ, తహశీల్దార్ భారతి, ఇఒఆర్‌డి పుల్లయ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి, చింతలచెరువు గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, జడ్పీటీసీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్, వైసిపి మైనార్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముల్లారఫి, సర్పంచిలు మౌలిబాషా, షరీఫ్, ఎంపిటీసీలు లక్ష్మిరెడ్డి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతన పెన్షన్లను సచివాలయ ఈఓ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది వెంకటేష్ ఆధ్వర్యంలో సర్పంచి కందుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పెన్షన్ కానుక నగదు పెంపు వల్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. అలాగే శిరివెళ్లలో ఎంపిపి నాయక్ మొహమ్మద్ వసీం, జిల్లా వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్‌లు పింఛన్లు పంపిణీ చేశారు. వాలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండలంలోని ఆర్.నాగులవరం సచివాలయంలో కొత్తగా మంజూరైన 6,పెన్షన్‌లను ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి పంపిణీ చేశారు. సర్పంచి గంధం సావిత్రమ్మ, ఉప సర్పంచ్ సింహం, వైసిపి నాయకులు, డి. దస్తగిరి, మస్తాన్, పంచాయతీ కార్యదర్శి ఆదిలక్ష్మి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలో నూతనంగా మంజూరయిన పింఛన్లను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. సర్పంచ్ పల్లవి, ఎంపిపి హుస్సేన్ బీ, ఎంపీడీఓ దస్తగిరి, ఈఓ అనురాధ, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, రాజ, పాలం చంద్ర శేఖర్ రెడ్డి సర్పంచులు పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ :** ఉయ్యాలవాడలో కొత్తగా మంజూరయిన 16 పింఛన్లను ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ సచివాలయంలో పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీం, ప్రెసిడెంట్ మేకల ఓబులేసు, మాజీ సర్పంచ్ పోచా రాధాకృష్ణ రెడ్డి, విఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పెరిగిన పెన్షన్లను, నూతనంగా మంజూరైన 173 పింఛన్లను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. జడ్పిటిసి ఆర్బి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిపి నాగమద్దమ్మ, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో విజయసింహారెడ్డి, ఖాలిక్ భాష, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు వెంకటకృష్ణారెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి, శివానందరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పెసరవాయి ఎల్లారెడ్డి, కరిమద్దల పుల్లయ్య, బాల చిన్ని, కుర్రపోలూరు సర్పంచ్ మాలిక్ భాష పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని జై కిసాన్ పార్క్‌లో కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ సుకూర్ , వైస్ చైర్మన్లు మొల్ల రబ్బాని, ప్రశాంతి , మున్సిపల్ కమిషనర్ కిషోర్, తహసిల్దార్ పుల్లయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని మీర్జాపురం గ్రామంలో సర్పంచి లాయర్ బి మహేశ్వర్ రెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

పగిడ్యాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోగురు ఆర్థర్

శిరివెళ్ల : వెంకటాపురంలో పెన్షన్ కానుక పంపిణీ చేస్తున సర్పంచ్ కందుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి

రుద్రవరంలో..

కొలిమిగుండ్లలో..

గడివేముల : పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఐ.ఏ.నం. 47/2020 ఇన్ ఓ.యస్ నం. 158/2019

జి.ఉషారాణి. ...వాది/పిటీషనర్

వర్సెస్

వై.నాగిరెడ్డి (డైడ్) అతని వారసులు.

...ప్రతివాది/రేస్పాండెంట్

నోటీస్ టు ది రేస్పాండెంట్ నెం.6

శ్రీమతి ఎల్లాల స్వప్న D/o లేట్ నాగిరెడ్డి,
W/o అమరేశ్వర రెడ్డి వయస్సు 23 సంII, హిందూ,
గృహిణి, ఇంటి నం.5–58/1, రైతు నగరం గ్రామం
మరియు పోస్ట్, నంద్యాల జిల్లా.

పైన తెలిపిన వాది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పైన తెలిపిన వై.నాగిరెడ్డి పై ప్రామిసరి నోటు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో వై. నాగిరెడ్డి మరణించినందున అతని వారసులు గా చేర్చుటకై పైన తెలిపిన కోర్టు లో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను నందు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 6 వ రేస్పాండెంట్ అయిన నీకు కోర్టు వారినుండి ఎన్ని నోటీసులు పంపించినా కూడా నీవు తీసుకొనకపోవడం వలన, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసులు ప్రకటించడమైనది. కావున పైన తెలిపిన కోర్టు నందు 20.01.2023 వతేదీన ఉ. 10.30 ని లకు నీవు గాని, నీ తరువున న్యాయవాదిగానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 20-01-2023.

ఇట్లు
యం. మురళీ మోహన్,
బి.నగేశ్,
వాది/పిటీషనర్ తరపున,
న్యాయవాదులు, ఆత్మకూరు, నంద్యాల జిల్లా
మొబైల్ నెం. 9849634427,9866949355

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఐ.ఏ.నం. 76/2020 ఇన్ ఓ.యస్ నం. 148/2019

వై.వెంకట రెడ్డి. ...వాది/పిటీషనర్

వర్సెస్

వై.నాగిరెడ్డి (డైడ్) అతని వారసులు.

...ప్రతివాది/రేస్పాండెంట్

నోటీస్ టు ది రేస్పాండెంట్ నెం.6

శ్రీమతి ఎల్లాల స్వప్న D/o లేట్ నాగిరెడ్డి,
W/o అమరేశ్వర రెడ్డి వయస్సు 23 సంII, హిందూ,
గృహిణి, ఇంటి నం.5–58/1, రైతు నగరం గ్రామం
మరియు పోస్ట్, నంద్యాల జిల్లా.

పైన తెలిపిన వాది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పైన తెలిపిన వై.నాగిరెడ్డి పై ప్రామిసరి నోటు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో వై. నాగిరెడ్డి మరణించినందున అతని వారసులు గా చేర్చుటకై పైన తెలిపిన కోర్టు లో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను నందు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 6 వ రేస్పాండెంట్ అయిన నీకు కోర్టు వారినుండి ఎన్ని నోటీసులు పంపించినా కూడా నీవు తీసుకొనకపోవడం వలన, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసులు ప్రకటించడమైనది. కావున పైన తెలిపిన కోర్టు నందు 20.01.2023 వతేదీన ఉ. 10.30 ని లకు నీవు గాని, నీ తరువున న్యాయవాదిగానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 20-01-2023.

ఇట్లు
యం. మురళీ మోహన్,
బి.నగేశ్,
వాది/పిటీషనర్ తరపున,
న్యాయవాదులు, ఆత్మకూరు, నంద్యాల జిల్లా
మొబైల్ నెం. 9849634427,9866949355

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,
ఆత్మకూరు నంద్యాల జిల్లా
ఐ.ఏ.నం. 75/2020 ఇన్ ఓ.యస్ నం. 147/2019

కె.పాండు ...వాది/పిటీషనర్

వర్సెస్

వై.నాగిరెడ్డి (డైడ్) అతని వారసులు.

...ప్రతివాది/రేస్పాండెంట్

నోటీస్ టు ది రేస్పాండెంట్ నెం.6

శ్రీమతి ఎల్లాల స్వప్న D/o లేట్ నాగిరెడ్డి,
W/o అమరేశ్వర రెడ్డి వయస్సు 23 సంII, హిందూ,
గృహిణి, ఇంటి నం.5–58/1, రైతు నగరం గ్రామం
మరియు పోస్ట్, నంద్యాల జిల్లా.

పైన తెలిపిన వాది జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పైన తెలిపిన వై.నాగిరెడ్డి పై ప్రామిసరి నోటు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో వై. నాగిరెడ్డి మరణించినందున అతని వారసులు గా చేర్చుటకై పైన తెలిపిన కోర్టు లో పిటిషను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషను నందు కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 6 వ రేస్పాండెంట్ అయిన నీకు కోర్టు వారినుండి ఎన్ని నోటీసులు పంపించినా కూడా నీవు తీసుకొనకపోవడం వలన, కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసులు ప్రకటించడమైనది. కావున పైన తెలిపిన కోర్టు నందు 20.01.2023 వతేదీన ఉ. 10.30 ని లకు నీవు గాని, నీ తరువున న్యాయవాదిగానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల కోర్టు వారు నీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 20-01-2023.

ఇట్లు
యం. మురళీ మోహన్,
బి.నగేశ్,
వాది/పిటీషనర్ తరపున,
న్యాయవాదులు, ఆత్మకూరు, నంద్యాల జిల్లా
మొబైల్ నెం. 9849634427,9866949355